నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం
మంగళవారం 17-6-2025 పేజీలు: 20





## బుచ్చిరాజుపాలెంలో
# భారీ కబ్జా



- సర్కార్ భూమిని మింగేసిన మహా ఘనులు
- తప్పుడు సర్వే నంబర్ తో ప్రభుత్వ బంజరు భూమి కబ్జా..
- బహిరంగంగా నిర్మాణం చేపడుతున్న పట్టించుకోని జీవీఎంసీ అధికారులు
- నిర్మాణంపై వరుస ఫిర్యాదులు
- రంగంలోకి దిగిన బ్రోకర్లు
- కొందరు అధికారులకు భారీ ముడుపులు ?
- రెవెన్యూ,జీవీఎంసీ అధికారుల తీరుపై తీవ్ర ఆరోపణలు
- ఈ అవినీతి పై ఏసీబీ దృష్టి సారించాలని ముక్తకంఠంతో కోరుతున్న స్థానికులు
- ప్రభుత్వ భూమిని కాపాడాలని జిల్లా కలెక్టర్‌కు ప్రజలు వినతి

7వ పేజీలో

## యోగా..ఆరోగ్య రంగంలో
# గేమ్ ఛేంజర్



- 5 లక్షల మంది యోగా చేసేందుకు వేదికైన విశాఖ
- ఇక్కడి ప్రజలు చాలా క్రమశిక్షణతో ఉంటారు..అందుకే విశాఖ నాకిష్టం
- యోగా అందరి జీవితాల్లో భాగం కావాలి
- విశాఖ యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం
- విద్యార్థి దశ నుంచే యోగా అలవాటు కావాలి
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)

ఈ నెల 21న విశాఖపట్నం ఆర్కే బీచ్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సర్వం సిద్ధం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఒకేచోట 5 లక్షల మందితో నిర్వహించే ఈ కార్యక్రమానికి విశాఖపట్నం వేదికైందని అన్నారు. ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ వేదికకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించిన సీఎం అధికారులకు (తరువాయి 2వ పేజీలో)

## యోగాంధ్ర కార్యక్రమ సందర్భంగా
# ట్రాఫిక్ మళ్లింపులు



- ట్రాఫిక్ ఆంక్షలకు ప్రజలు సహకరించాలి
- వివిఐపీ, వివిపి, సాధారణ వ్యక్తులకు పార్కింగ్ స్థలాలు కేటాయించాం
- 2000 మంది ట్రాఫిక్ సిబ్బందితో విధులు
- పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరు కానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21న యోగాంధ్ర 2025 వేదిక ఆర్కే బీచ్ కాళీమాత టెంపుల్ వద్ద ప్రధానమంత్రి పాల్గొంటున్న సందర్భంగా,వివిధ దేశాల నుండి అనేకమంది ప్రతినిధులు, యోగ ఔత్సాహికులు, అలాగే రాష్ట్ర (తరువాయి 2వ పేజీలో)

## జీవీఎంసీ కమిషనర్‌గా
# కేతన్ గార్గ్

(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)



విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కమిషనర్ గా కేతన్ గార్గ్ నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాజ మండ్రి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ప్రస్తుతం పనిచేస్తున్న కేతన్‌ను జీవీఎంసీ (తరువాయి 2వ పేజీలో)

# మెట్రోకి భూ సేకరణ



7వ పేజీలో

- నగరంలో 9.22 ఎకరాల పట్టా భూమి
- 87 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరమని నిర్ధారణ
- నిర్వాసితుల సామాజిక, ఆర్థిక, సాంఘిక స్థితిగతులపై సర్వే
- క్షేత్ర పరిశీలన చేపట్టిన అధికారులు

# యోగాంధ్ర కార్యక్రమ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు



**(మొదటి పేజీ తరువాయి)**

నలుమూలల నుంచి సుమారు ఐదు లక్షల మంది ఈ మెగా ఈవెంట్ లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా విశాఖ నగర ప్రజలకు కొన్ని రకాల ట్రాఫిక్ ఆంక్షలు విదించడం జరుగుతుందని విశాఖ పోలీసులు తెలియజేస్తున్నారు. దీనిని విశాఖ నగర ప్రజలు గమనించవలసిందిగా విశాఖపట్నం సిటీ ట్రాఫిక్ పోలీసు వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మెగా ఈవెంట్ లో బాగంగా వివిధ జిల్లాల నుంచి వేలాది బస్సులుల విశాఖపట్నం యోగ ఔత్సాహితులతో రావడం జరుగుతుంది. ఈ బస్సులన్నీ 20న

ఉదయం బయలుదేరి,వారి దూరంను బట్టి అర్ధరాత్రి నుంచి వేకువ ఝామున 4/5 గంటలకు విశాఖ నగరానికి చేరుకొని వారి వారి నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాలకు చేరుకుంటాయి. అక్కడినుంచి కొన్ని పార్కింగ్ ప్రదేశాల నుండి కొద్దిదూరం పాటు అనగా సుమారు 100 మీటర్ల నుంచి 500 మీటర్లు వరకు కాలినడకన వారికి నిర్దేశించిన కంపార్ట్మెంట్లోకి చేరుతారు. కొన్ని కొన్ని రూట్లలో నేరుగా వారి యొక్క యోగ ప్లేస్ , కంపార్ట్మెంట్ వరకు బస్సుల్లో తీసుకెళ్లి వారిని అక్కడ డ్రాప్ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా భద్రతా కారణాల దృష్ట్యా, యోగాంధ్రలో కార్యక్రమంలో పాల్గొనే ఔత్సాహికులకి ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండేందుకుగాను కొన్ని ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుంది.

**ట్రాఫిక్ ఆంక్షలు..**

రామకృష్ణ బీచ్ నందు సభా వేదిక ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నందున ఈనెల 17 నుండి 21 వరకు ఎన్టీఆర్ సర్కిల్ నుండి పార్కు హెూటల్ జంక్షన్ వరకు పూర్తిగా బీచ్ రోడ్డు మూసి వేస్తున్నారు. కావున ఆయా తేదీలలో అన్ని రకాల సాధారణ వాహనదారులకు , బీచ్ రోడ్డుకు వచ్చే సందర్శకులకు భద్రత కారణాల దృష్ట్యా వాహనాల రాకపోకలను నిషేధించడమైనదని పోలీసులు తెలియజేస్తున్నారు. కావున బీచ్ రోడ్డుకు అనుకుని ఉన్న నివాసితులు ప్రత్యామ్నయ మార్గాలను ఎంచుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. పార్క్ హెూటల్ జంక్షన్ నుండి భీమిలి బీచ్ వరకు బీచ్ రోడ్ అంతట యోగ స్టేజిలు ఏర్పాటు చేయవలసి ఉన్నందున ఈనెల 19 నుంచి 21 వరకు అన్ని రకాల సాధారణ వాహనదారులకు, బీచ్ కి వచ్చే సందర్శకులకు భద్రత కారణాల దృష్ట్యా ఈ రెండు రోజులు బీచ్ రోడ్ లో వాహనాల రాకపోకలను నిషేధిస్తున్నట్లు తెలిపారు.

**విఐపి పార్కింగ్ స్థలాలు ..**

బీచ్ రోడ్డు నందలో గల సభా వేదికకు వచ్చు విఐపి వాహనదారులు వారి వాహనాలను సిరిపురం, సిఆర్ రెడ్డి సర్కిల్, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఏపీఐఐసి గ్రౌండ్ కు చేరుకొని వారికి నిర్దేశించిన ప్రదేశంలో పార్కు చేసుకొని విశ్వప్రియ ఫంక్షన్ హాల్ మీదగా కాలినడకన సభా ప్రాంగణమునకు చేరుకొనవలెనని చెబుతున్నారు. సిరిపురం– సి ఆర్ రెడ్డి సర్కిల్ –ఆల్ ఇండియా రేడియో – ఏపీఐఐసీ గ్రౌండ్– విశ్వప్రియ ఫంక్షన్ హాల్ కి బీచ్ రోడ్డు ద్వారా నడిచి వెళ్ళవలెనని పేర్కొంటున్నారు. ఏయు గ్రౌండ్ నందు గల సభా వేదికకు వచ్చు విఐపి వాహనదారులు మద్దిలపాలెం ఆర్చ్ మీదుగా ఏయూలోకి ప్రవేశించి భాస్కర హాస్టల్ నందు పార్కు చేసుకొనవలెనని తెలియజేస్తున్నారు.

**సాధారణ వాహనదారుల పార్కింగ్..**

శ్రీకాకుళం జిల్లా నుండి యోగాలో పాల్గొనేందుకు వచ్చు బస్సులు శ్రీకాకుళం, భోగాపురం, తగరపువలస, చిలకపేట, భీమిలి మీదుగా బీచ్ రోడ్డుకు చేరుకొని వారికి అధికారులు కేటాయించిన కంపార్ట్మెంట్స్కు చేరుకొనవలెనని తెలియజేస్తున్నారు. శ్రీకాకుళం – భోగాపురం – తగరపువలస – చిలకపేట – భీమిలి. విజయనగరం నుండి యోగాలో పాల్గొనేందుకు వచ్చు బస్సులు విజయనగరం, తగరపువలస, బోయపాలెం దగ్గర ఎడమవైపుకు తిరిగి బీచ్ రోడ్డుకు చేరుకొని వారికి అధికారులు కేటాయించిన కంపార్ట్మెంట్స్కు చేరుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విజయనగరం – తగరపువలస – బోయపాలెం – లెఫ్ట్ టర్న్– బీచ్ రోడ్డు. అనకాపల్లి నుండి యోగాలో పాల్గొనేందుకు వచ్చు బస్సులు అనకాపల్లి పెందుర్తి, వేపగుంట, అడవివరం హనుమంతవాక, ఎండాడ మీదుగా లా కాలేజ్ రోడ్డుకు చేరుకుని వారికి కేటాయించిన కంపార్ట్మెంట్స్కు చేరుకోవాలని పేర్కొంటున్నారు. అనకాపల్లి – పెందుర్తి – వేపగుంట – అడవి వరం–హనుమంతువాక –ఎండాడ – లా కాలేజ్ రోడ్డు. అల్లూరి సీతా రామరాజు జిల్లాల నుండి యోగాలో పాల్గొనేందుకు వచ్చు బస్సులు వేపగుంట, అడవివరం హనుమం తవాక మీదుగా ఎం వి పి డబుల్ రోడ్డుకు చేరుకొని అక్కడ నుండి విశాఖ కంటి ఆసుపత్రి రోడ్డు ద్వారా గాని, విష్ణు హెూండా జంక్షన్ మీదుగా గాని, మద్దిలపాలెం జంక్షన్ మీదుగా గాని ఏయూ ప్రాంగణమునకు చేరుకొని వారికి కేటాయించిన పార్కింగ్ స్థలాలకు చేరుకొనవలెనని తెలియజేస్తున్నారు. ఏ ఎస్ ఆర్ డిస్ట్రిక్ట్– పెందుర్తి – వేపగుంట – అడవివరం – హనుమంతువాక– ఎంవిపి డబల్ రోడ్డు – ఏయూ గ్రౌండ్. ఆర్కే బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు యోగాలో పాల్గొనేందుకు వచ్చు విశాఖపట్నం సిటీ వాహనదారులు హైవే ద్వారా ప్రయాణించి, హైవే నుండి ఉన్న అప్రోచ్ రోడ్స్ ద్వారా అనగా ఎంవిపి డబ్బులు రోడ్డు, వెంకోజిపాలెం, హనుమంతవాక, విశాఖ వ్యాలీ, ఎండాడ, లా కాలేజ్ రోడ్, మారికవలస, బోయపాలెం, తగరపువలస మార్గాల ద్వారా బీచ్ రోడ్డుకు చేరుకొని అధికారులు ముందుగా తెలియజేసిన పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేసుకుని వారికి కేటాయించిన కంపార్ట్మెంట్లోకి వెళ్ళవలెనని వివరిస్తున్నారు.

**వాహనాల రాకపోకల నిషేధం..**

ఈనెల 20 మధ్యాహ్నం 12 గంటల నుండి తగరపువలస ఎన్ హెచ్–16 జంక్షన్ నుండి భీమిలి వైపు భారీ వాహనాల రాకపోకలు నిషేదించడమైనదని పోలీసులు తెలియజేస్తున్నారు. అనంతపురం ఫ్లైఓవర్ నుండి విశాఖపట్నం సిటీలోకి భారీ వాహనాలను అనుమతించబడవని అంటున్నారు ఆ వాహనదారులు ఆనందపురం జంక్షన్ నుండి డైవర్షన్ తీసుకొని పెందుర్తి, అనకాపల్లి మీదుగా మరల హైవేలోకి రావలెనని చెబుతున్నారు. అనకాపల్లి నుండి వచ్చు భారీ వాహనదారులు (పోర్ట్, నిత్యవసర వస్తువులను తీసుకెళ్ళ వాహనాలు మినహా) లంకెలపాలెం నుండి, పరవాడ నుండి, దేశపాత్రునిపాలెం నుండి సిటీ పరిధిలోకి ప్రవేశించరాదని పేర్కొంటున్నారు. వారు నేరుగా సబ్బవరం–పెందుర్తి –ఆనందపురం హైవే మార్గం లోనే వెళ్ళవలెనని చెబుతున్నారు. పెందుర్తి జంక్షన్ నుండి సిటీలోకి వచ్చు భారీ వాహనాలు (పోర్ట్ , నిత్యవసర వస్తువులను తీసుకెళ్ళు వాహనాలు మినహా నిషేధించడమైనదని తెలియజేస్తున్నారు. మద్దిలపాలెం ఇంజనీరింగ్ కాలేజ్ ఆర్చ్ నుండి 3 టౌన్ పోలీస్ స్టేషన్ వైపు విఐపి వాహనాలు తప్ప ఏ ఇతర వాహనదారులకు గాని పాదచారులకు గాని ఆరోజు ఉదయం 2 గంటల నుండి 11 గంటల వరకు యోగాలో పాల్గొనేందుకు వచ్చే వాహనదారులు తప్ప, వేరే ఏ ఇతర వాహనం దారులకు బీచ్ వైపుకు ప్రవేశం లేదని, ఏదైనా అత్యవసరమైతే ప్రత్యామ్నయ మార్గాలను ఎంచుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. వాహనదారులు పై సూచన పాటించి పోలీసు వారికి సహకరించి మన విశాఖ నగరంలో జరుగుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా నగర పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేస్తున్నారు.

**(మొదటి పేజీ తరువాయి)**

## యోగా..ఆరోగ్య రంగంలో గేమ్ ఛేంజర్

పలు సూచనలు చేశారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ కాలేజీ గ్రౌండ్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులు, కూటమి ప్రజాప్రతినిధులు, నేతలతో నోవాటెల్ హెూటల్‌లో సోమవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

**నాకు నచ్చిన నగరం విశాఖ**

'నేను ఎప్పుడూ ఇష్టపడే నగరం విశాఖపట్నం. ఇక్కడ ప్రశాంతత, సానుకూల వైఖరి, మంచికి సహకరించే మనస్తత్వం కలిగిన ప్రజలు ఉంటారు. హుద్‌హుద్ తుఫాన్ వచ్చిన సమయంలో వారం రోజుల పాటు విశాఖపట్నంలోనే ఉన్నాను. సంయమనంతో సమిష్టిగా ఉండి విపత్తును ఎదుర్కొందామని ప్రజలకు పిలుపునిచ్చా. ప్రజలందరినీ సాధారణ స్థితికి తీసుకొచ్చేవరకు కొన్ని నియమాలు పాటించాలని కోరితే అంతా పాటించారు. ఆ సమయంలో దీపావళి పండుగ కూడా వచ్చింది. ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లన్నీ ఎండిపోయాయి. అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయి, పండుగ జరుపుకోండి కానీ క్రాకర్స్ కాల్చవద్దని ప్రజల్ని కోరాను. క్రాకర్స్ కాల్చకుండా క్రమశిక్షణ, సామాజిక బాధ్యతతో మెలిగారు.

**డిక్లరేషన్ ప్రకటిస్తాం**

'నేను ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల్లో యోగా డేనే అత్యంత పెద్దది, గొప్పది. ఆరోగ్య రంగంలో పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ నెల 20న మాక్ ఈవెంట్ నిర్వహించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. విశాఖపట్నం యోగా డే డిక్లరేషన్ ప్రకటిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏం చేయగలుగుతాయో డిక్లరేషన్ ద్వారా ప్రకటిస్తాం.

**గిన్నిస్ రికార్డు సాధిస్తాం**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణకు విశాఖ అనువైన ప్రదేశం, మీరు చేయగలుగుతారని ప్రధాని మోదీ చెప్పగానే విజయవంతంగా చేస్తామని చెప్పా. యోగాను ప్రపంచమంతా జరుపుకునేలా ప్రధాని మోదీ కృషి చేశారు. 21వ తేదీన పౌరులు పాల్గొనేందుకు ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. సుందర నగరంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం చేయడం మన అదృష్టం. యోగా భవిష్యత్తులో అందరి జీవితంలో భాగం కావాలి. టెక్నాలజీ యుగంలో తీరికలేకుండా గడుపుతున్నాం. అందరిలో ఉండే ఆందోళన, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలకు యోగా పరిష్కారం. రాష్ట్రంలో యోగాంధ్ర థీమ్‌తో నెలరోజులపాటు కార్యక్రమం చేపట్టాం. చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా నెల రోజులుగా యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష ప్రదేశాల్లో నిర్వహిస్తాం. 2 కోట్లమంది యోగా డేలో పాల్గొంటారు. ఇప్పటికే 2.17 కోట్లమంది పాల్గొంటామని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 25 లక్షల మందికి సర్టిఫికెట్లు ఇస్తాం. గిన్నిస్ రికార్డుకు ప్రయత్నిస్తున్నాం..తప్పకుండా సాధిస్తాం.

**విద్యార్థి దశనుంచే యోగా అలవాటు చేసుకోవాలి**

'9వ తరగతి పైన చదివే ప్రతి విద్యార్థి యోగా అలవాటు చేసుకోవాలి. మహిళలు, పురుషులు అనే వ్యత్యాసం లేకుండా అందరూ భాగస్వాములు కావాలి. శిక్షకులు, డాక్టర్లను అందుబాటులో ఉంచుతాం. ప్రతి 100 మందికి ఒక మరుగుదొడ్డి ఏర్పాటు చేశాం. యోగా కార్యక్రమానికి వచ్చే వారికి వాహన సదుపాయం కల్పించాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చే అవకాశం ఉంది. 11 నేవీ షిప్పుల్లో యోగాసనాలు ఉంటాయి. ఏద్కెనా అనివార్య పరిస్థితులు ఏర్పడి ఆర్కే బీచ్‌లో ఆంటంకం కలిగితే ప్రత్యామ్నాయంగా ఆంధ్రా యూనివర్సిటీలో కూడా నిర్వహించేలా ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే 3.5 లక్షల మందికి యోగా మ్యాట్స్ సిద్ధం చేశాం. 5 లక్షల మందికి టీ షర్ట్స్ అందిస్తాం.

**వారసత్వ సంపద యోగా**

ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం భాగస్వామ్యమై ప్రజా ఉద్యమంగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రజల కోసం చేసే కార్యక్రమం. యోగా వారసత్వ సంపద. భావితరాలకు అప్పగించే బాధ్యత మనమంతా తీసుకోవాలి. ప్రస్తుతం ఏద్కెనా ఆరోగ్య సమస్యకు మెడిసిన్ వేసుకుంటున్నాం. తర్వాత దాని ప్రభావం శరీరంలో తప్పకుండా చూపిస్తుంది. యోగాకు కొంత సమయం కేటాయించి చేస్తే ఇంట్లో వారికి, సమాజానికి భారం కాకుండా ఆరోగ్యంగా ఉంటాం. అన్ని వర్గాలు, మతాలు, కులాలు, ప్రాంతాలు కలసి చేయాల్సిన కార్యక్రమం ఇది. దీనిద్వారా మెరుగైన జీవన ప్రమాణం లభిస్తుంది. మా ప్రభుత్వం ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తోంది. 30 రోజుల కార్యక్రమం తర్వాత కూడా యోగా కార్యక్రమాలు కొనసాగించేలా ప్రయత్నిస్తాం. కలుషిత ఆలోచనలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు .

'బిల్ గేట్స్ ఫౌండేషన్ ఏపీ వైద్య రంగంలో సేవలందించేందుకు ముందుకొచ్చింది. ప్రస్తుతం కుప్పంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాం. 6 నెలల్లో చిత్తూరు, రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు నిర్వహిస్తాం. ఏపీని ఆరోగ్యాంధ్రగా మార్చుతా. హెల్తీ, వెల్తీ హ్యాపీ రాష్ట్రంగా మార్చుతాం. కలుషిత ఆలోచన చేస్తే కలుషిత ఫలితాలే వస్తాయి...స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తే స్వచ్ఛమైన పలితాలు వస్తాయి. ఇది మీడియా, సోషల్ మీడియా, రాజకీయ నాయకులు, సమాజంలో అన్ని వర్గాలకు వర్తిస్తుంది. కొందరు కలుషిత ఆలోచన చేసి సమాజాన్ని కలుషితం చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. అలాంటి వారిని సమాజానికి దూరం పెడితేనే బాగుంటాం. లేదంటే సమస్యల సుడిగుండంలో ఇరుక్కుపోతాం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**(మొదటి పేజీ తరువాయి)**

## జీవీఎంసీ కమిషనర్‌గా కేతన్ గార్గ్

కమిషనర్‌గా బదిలీ చేశా రు. రాజస్థాన్ కు చెందిన కేతన్ 2018 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా, విజయనగరం, రాజంపేటల్లో వివిధ హెూదాల్లో అయన పనిచేశారు. జీవీఎంసీ కమిషనర్ పనిచేసిన సంపత్ ను బదిలీ చేసి దాదాపు ఆరు నెలలు అయ్యింది. అప్పటి నుంచీ ఆ బాధ్యతల్ని విశాఖ కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాదుకు అప్పగించిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో నగరంలో పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాల్సి ఉంది. కమిషనర్ లేకపోవడంతో జీవీఎంసీ పనులు వేగంగా ముందుకు కదలడం లేదు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం కేతన్‌ను ఎట్టకేలకు కమిషనర్‌గా నియమించింది.

**బుధవారం బాధ్యతలు చేపట్టే ఛాన్స్...!**

జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈయన ఐఏఎస్ కాకముందు 2012 నుంచి 14 వరకూ బ్యాంక్ ఆఫ్ బరోడాలో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేశారు. 2014లో సివిల్స్‌లో ఐఆర్ఎస్ అధికారిగా ఎంపికయ్యారు. 2014 నుంచి 2018 వరకూ ఇన్‌కం ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ మళ్లీ సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యారు. 2018లో ఐఏఎస్ సాధించారు.




## కూటమి ఏడాది పాలన వెన్నుపోటే...

**- మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ధ్వజం**

**- జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ**



**దేవరాపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలకు వెన్ను పోటు తప్ప ఒరిగిందేమీ లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైసీపీ రాష్ట్ర వ్యవహారాల సలహా సంఘం సభ్యులు బూడి ముత్యాలనాయుడు ద్వజమెత్తారు. ఏడాది కాలంలో ప్రభుత్వంలో పరిపాలన, అవినీతి పరి పాలన, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో, మహిళలు మీద, బాలికలు మీద జరిగిన దాడులు, హత్యాచారాలతో పాలన జరిగిందన్నారు. ఐదు కోట్ల మంది ప్రజలకు మీరు చేసిన వెన్నుపోటు పై జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం పేరుతో మండలంలోని తారువ గ్రామంలో తన స్వగృహం వద్ద సోమవారం పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన విధ్వంస పాలన పుస్తకంలో పొందుపరచడం జరిగిందన్నారు. మా హయంలో కార్యక్రమాలు, ఈ ఏడాదిలో జరిగిన కార్యక్రమాలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మొత్తం 140 ఇవ్వడం జరిగిందన్నారు. వాటిలో సూపర్ సిక్స్ పథకాలు ప్రధాన మైనవన్నారు. వాటిని అమలు చేయలేదని విమర్శించారు. కూటమి పాలనలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందన్నారు. మీ ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి అన్యాయం జరిగినా ప్రజలు పక్షాన ప్రశ్నిస్తాను అన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఆడపిల్లలపై ఎన్నో అత్యాచారాలు,అరాచకాలు జరుగుతున్నా ఎక్కడ ఉన్నారు. మీరు మీ గొంతు ఎందుకు మూగబోయిందిని పవన్ కళ్యాణ్ ని మాజీ మంత్రి బూడి ప్రశ్నించారు. మాడుగుల, చోడవరం నియోజకవర్గంలో ఉన్న గోవాడ చక్కెర కర్మాగారంపై ఆధార పడి ఉన్న రైతులు వారి కుటుంబం సభ్యులు, కార్మికులు వారి కుటుంబం సభ్యుల మునుగడ ఏంటి వారి భవిష్యత్తు ప్రశ్నర్ధకమేణానన్నారు. మేము అధికారంలోకి వస్తే షుగర్ ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తీసుకువస్తామన్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు, చోడవరం, మాడుగుల శాసనసభ్యులు, కూటమి ప్రభుత్వం, పార్టీ ప్రతినిధులు ఇచ్చిన మాట హామీలు గాలి మాట్లేనానని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చింతల బుల్లి లక్ష్మి , మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు ,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు వరదపురెడ్డి లలితానాయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్.టి.ఐ అధ్యక్షులు కోటాన వెంకటరమణ,చోడవరం చక్కెర కర్మాగార చెరుకు అభివృద్ధి మండలి డైరెక్టర్ (సిడిసి ) అన్నం రాము , వైస్ ఎంపీపీ పంచాద సింహాచలం నాయుడు,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కర్రి సూరి నాయుడు ,మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు దేముడు నాయుడు , ఎం. అలమండ ఎంపీటీసీ పోతల వెంకటరావు ,గరిసింగి ఎంపీటీసీ కోలా వెంకటరమణ (గోపి),కొత్తపెంట సర్పంచ్ రొంగలి వెంకట్రావు, వేచలం సర్పంచ్ నాగిరెడ్డి శతారి నాయుడు , దేవరాపల్లి కోపరేటివ్ మాజీ అధ్యక్షులు దాసరి గోపి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుగత వెంకటరమణ , కాటిపాము పెదనాయుడు , అన్నం వెంకటరావు , మజ్జి రాజు, గొర్లె రామ కొండలరావు, బూడి సూర్యనారాయణ , డోకల ఏరుకునాయుడు, గొర్రెపోటు తమ్మునాయుడు , కోరుపోలు శ్రీను , రాళ్లపల్లి శ్రీను , విస్సరాపు అప్పారావు, వేచలపు చిన్నం నాయుడు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవనంపై నుండి పడి కార్మికుడు మృతి



**సబ్బవరం, జూన్ 16, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలోని వంగలి లో ఏర్పాటు అవుతున్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ యూనివర్సిటీ నిర్మాణం పనుల్లో ఈ నెల 9న ఓ భవన నిర్మాణ కార్మికుడు భవనం పై నుండి పడి మృతి చెందిన ఘటనలో మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని, మృతుని కుటుంబానికి నష్ట పరిహారం తో పాటు కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని మండల సిపిఎం కార్యదర్శి ఉప్పాడ సత్యవతి డిమాండ్ చేసారు.ఐ ఐ పి ఈ నిర్మాణ పనులు చేస్తున్న కె పి సి కాంట్రక్టర్ మృతుడు షేక్ ఉమ్మరవల్లి కుటుంబానికి భార్య, కుమార్తె, కుమారుడికి మోసం చేసి 3లక్షలు ఇచ్చి పోలిసుల సమక్షం లో ఇన్సూరెన్స్ 15లక్షలు ఇస్తామని నమ్మబలికి అగ్రిమెంట్ ఇచ్చి వదిలించుకున్నారని సిపిఎం నాయకులు సత్యవతి ఆరోపించారు. కాంట్రాక్టర్ ఎవరికి తెలియకుండా చేయడమే కాకుండా గేట్లు వేసి బయట వారిని రాకుండా అడ్డుకొని వారికీ నచ్చినట్లు చేస్తే ఎలా అని ఆమె ప్రశ్నించారు.మృతుని కుటుంబానికి 50లక్షలు నష్టపరిహారం, ఒక కుటుంబ సభ్యునికి సంస్థలో ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు. మృతుడు ఈ నెల 2న పనుల్లో జాయిన్ అయి 9న భవనం పై నుండి జారిపడి మృతి చెందితే కంపెనీ ఎలా ఇన్సూరెన్స్ మంజూరు చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటి కైనా ఉన్నతాధికారులు ఈ సంఘటన పై స్పందించి కంపెనీ భద్రత, సేఫ్టీ నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? అరా తీయాలన్నారు. అలాగే పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని డిమాండ్ చేసారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చెపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ దిగి వచ్చి మృతుడు కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు.

## ఒకే కుటుంబంలో ముగ్గురికి 'తల్లికి వందనం'

**- హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు**

**- కృతజ్ఞతలు తెలిపిన కూటమి నాయకులు**



**దేవరాపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని తారువ గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి తల్లికి వందనం పథకం కింద రూ.39వేలు వారి అకౌంట్లో జమయ్యాయి. ఘంటసాల నాగలక్ష్మి, సుబ్బరాజు దంపతులకు చెందిన చంద్రిక ( 8వ తరగతి ), చారు హాసిని ( 8వ తరగతి ), మణీంద్ర ( 6వ తరగతి), చదువుతున్నారు. ఈ ముగ్గురు పిల్లలకీ తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.13వేలు చొప్పున రూ.39 వేలు వాళ్ళ అకౌంట్లో జమయ్యాయి. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేశ్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కృతజ్ఞతలు తెలిపినట్లు స్థానిక గ్రామ టిడిపి అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా బోయిల కింతాడ గ్రామానికి చెందిన అమరపల్లి అప్పారావుకి తల్లికి వందనం పథకం ద్వారా తన ముగ్గురు కుమార్తెలకు 39 వేల రూపాయలు అకౌంట్లో జమయ్యాయి. ఇచ్చిన మాట నెరవేర్చుకున్న కూటమి ప్రభుత్వానికి స్థానిక నాయకులు కొమర బాబురావు, దాసరి వెంకు నాయుడు, కొప్పాక కాసుబాబు, కొప్పాక మాలి బాబు కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ

**మునగపాక, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని గంగాదేవి పేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, రామచంద్రరావు చేతుల మీదగా పుస్తకాలు పంపిణీ చేశారు, అలాగే వాడ్రాపల్లిలో ప్రభుత్వ స్కూల్లో సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, కూటమి నాయకులు మల్ల వరహా నర్సింగరావు, సూరిశెట్టి శివాజీ, కాండ్రేగుల నూక అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



## అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 16, మేజర్‌న్యూస్:** అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక ( పీ.జి.ఆర్.ఎస్) లో కలెక్టర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు, కె.ఆర్.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వి.ఎస్. సుబ్బ లక్ష్మిలు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ముందుగా శాఖల వారీగా ఒక్కో శాఖలో పెండింగులో ఉన్న అర్జీలపై కలెక్టర్ విజయ క్రిష్ణన్ సమీక్షించారు. ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని తెలిపారు. అదే విధంగా డివిజన్, మండల, గ్రామస్థాయిలలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పక హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాల న్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియ జేయాలని, పరిష్కారం కాని ధరఖాస్తుల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలని, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి గడువులోపల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి సుధీర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి కె మనో రామ, ఎ పి ఈ పి డి సి ఎల్ ఎస్ ఈ. ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ప్రారంభం



**బాడంగి, జూన్ 16, మేజర్ న్యూస్:** బాడంగి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన తాజా కాయగూరల స్టాల్‌ను ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేశారు. ఈ స్టాల్ ద్వారా ప్రకృతి విధానంలో సాగుచేసిన కూరగాయలను విక్రయించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ “ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండిన ఉత్పత్తులు రసాయనములు లేకుండా సాగు చేయబడినవిగా ఉండి, అవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ విధానాన్ని ప్రోత్సహించడం వల్ల తక్కువ పెట్టుబడి తో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని ఆయన అన్నారు రైతులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని, తోటి రైతులు కూడా ఈ ప్రకృతి వ్యవసాయాన్ని స్వీకరించాలన్నదే మా ఆశయం” అని ఆయన అన్నారు ప్రకృతి పద్ధతిలో పండిన కూరగాయలకు ప్రజలు నుంచి మంచి ఆదరణ లభించడం కోసం ఆయన సొంత నిధులతో ముందుగా ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేశారు ఎంపీడీవోను అనుసరించి మిగిలిన అధికారులందరూ కూడా కొనుగోలు చేశారు ఈ తరహా కార్యక్రమాలు రైతులను సహజవిధాన వ్యవసాయాన్ని వైపు ఆకర్షించడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్: ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూన్ 16: మేజర్ న్యూస్:** బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు బొబ్బిలి పట్టణం మరియు పలు మండలాలు నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రధానంగా లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు ఎమ్మెల్యే ని కలిసి తమ సమస్యలను విన్నవించారు. గత 6మాసాలుగా తమకు జీతభత్యాలు ఇవ్వడం లేదని, అలాగే తమ పీఎఫ్ డబ్బులు కూడా ఎన్ సి ఎస్ సంస్థ జమచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు ఎమ్మెల్యే బేబీనాయన సానుకూలంగా స్పందించి, ఉద్యోగులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధించిన కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాడంగి మండల పశువైద్యాధికారిగా డాక్టర్ సతీష్ కుమార్



**బాడంగి, జూన్ 16, మేజర్ న్యూస్:** బాడంగి మండలం పశు వైద్య అధికారిగా డాక్టర్ఎం సతీష్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో బొబ్బిలి మండలం పెంట, పశు వైద్యాధికారిగా బాడంగి ఇంచార్జ్ పశు వైద్యాధికారి గా విధులు నిర్వహించేవారు ఇప్పుడు బాడంగి మండలం పశు వైద్య అధికారిగా పూర్తి బాధ్యతలను స్వీకరించారు




## ప్రభుత్వం ఆసుపత్రిలో రోగులకు నేను సైతం స్వచ్ఛంద సంస్థ అన్నదాన కార్యక్రమం




**బొబ్బిలి జూన్ 16: మేజర్ న్యూస్:** నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు సోమవారం కు 400 రోజులు అన్నదాన కార్యక్రమం పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రోగులు బంధువులకు అన్నదాన కార్యక్రమం నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు శ్రీ శ్రీనివాస కరస్పాండెంట్ బొంగు గౌరీ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రోగులనుండి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంబార్ కి శరత్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, కౌన్సిల్ సభ్యులు వేణుగోపాల్ నాయుడు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు, వైద్యులు కృష్ణకుమార్, రాజా రమేష్,ఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు రౌతు రామ్మూర్తి నాయుడు, శ్రీనివాసా పారిశ్రామిక శిక్షణ సంస్థ ఇన్స్ట్రక్టర్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## సి.సి రోడ్లు, సి సి డ్రైన్లు మరియు కల్వర్టులు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మునిసిపల్ చైర్ పర్సన్ శరత్‌బాబు



**బొబ్బిలి, జూన్ 16: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజక వర్గ గౌరవ శాసన సభ్యులు బేబీ నాయన ఆదేశముల ప్రకారం బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో ఉన్న 15 వ వార్డు నందు గొల్లవీధి కృష్ణుడు గుడి దగ్గర 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే సి సి డ్రైన్ కు మరియు 21వ వార్డు నాయుడు కాలనీలో సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే సి.సి రోడ్లు, కల్వర్టులు నిర్మాణానికి బొబ్బిలి పురపాలక సంఘ చైర్ పర్సన్ ఆర్ శరత్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి పురపాలక సంఘంను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. శంకుస్థాపన చేసిన పనులు అన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి, బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త మరిసర్ల రామారావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కిరణ్ కుమార్, అసిస్టెంట్ పైకి ఇంజనీర్ శ్రీ కోటేశ్వర రావు, రౌతు రామమూర్తి నాయుడు మరియు పలువురు కౌన్సిలర్లు, వార్డు ఇన్ చార్జ్ లు మరియు టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి




**బాడంగి, జూన్ 16, మేజర్ న్యూస్:** అంగన్వాడీలకు న్యాయం జరగాలని, వారికి ప్రజలందరితోపాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు తప్పనిసరిగా జరగాలని డిమాండ్ చేస్తూ సోమవారం బాడంగి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఏ. సురేష్ మాట్లాడుతూ, “అంగన్వాడి వర్కర్లు డిమాండ్లన్నీ న్యాయబద్ధమైనవని ప్రభుత్వం ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారి శ్రమకు సరైన పారితోషికం, సంక్షేమ పథకాల అమలు అనేది వారి హక్కు” అని ఆయన అన్నారు.అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు రవణమ్మ మాట్లాడుతూ, వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి, అంగన్వాడి వర్కర్లందరూకు న్యాయం జరిగేటట్లు అంతేకాకుండా సంక్షేమ పథకాలను అంగన్వాడీ వర్కర్స్ అందరు కు అమలు చేయాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సెక్టర్ లీడర్లు సీత, కృష్ణవేణి, పార్వతి, ఉమా తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు డిప్యూటీ తహసీల్దార్ (డి.టి) ధనం కు వినతిపత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో అనేకమంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని, తమ హక్కుల కోసం సంఘబద్ధంగా పోరాడేందుకు సంకల్పం వ్యక్తం చేశారు.

## జనసేనలో చేరిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్



**నెల్లిమర్ల, జూన్ 16, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంటా సత్యనారాయణ తన అనుచరులతో కలిసి సోమవారం జనసేన పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఆ పార్టీ ఓబీసీ జిల్లా విభాగం అధ్యక్షుడు రాయల తారకేశ్వరరావు, మండల అధ్యక్షుడు పృథ్వి, నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ కొమ్మూరు మధుసూదనరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆదపాక రాంబాబు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కృష్ణమోహన్, సింగ్ రవి తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, జిల్లా నాయకులు లోకం ప్రసాద్ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గములో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా నెల్లిమర్ల నగర పంచాయతీలో పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. సత్యనారాయణ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే మాధవి విధానాలు నచ్చి, పార్టీలో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, జనసేన పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ లు అప్పికొండ రవికుమార్, రవ్వా నాని తదితరులు పాల్గొన్నారు.

## 10 మంది జూదరుల అరెస్టు



**పూసపాటిరేగ, జూన్ 16, మేజర్ న్యూస్:** మండలంలోని మారు మూల గ్రామమైన కొల్లా యవలస సమీపంలో ఓ జీడి మామిడి తోటలో రహస్యం గా పేకాడు తున్న జూదరులను పోలీసులు మోటువేసి సోమవారం పట్టుకున్నారు. రహస్యంగా పేకాడుతున్న జూదరులను గుర్తించిన పోలీసులు ఎస్సై దుర్గాప్రసాద్ పోలీసులతో వెళ్లి 9మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.14, 210 ల నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట నిర్వహించే ప్రదేశంలో నాలుగు ద్విచక్ర వాహనాలతో పాటు, 9 చర్వానీలను స్వాధీనం చేసుకొని జూదరులను కోర్టు రిమాండ్కు తరలిస్తున్నట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలిపారు.




## ఆరోగ్యకరమైన సమాజానికి "యోగా" అవసరం

### శాసనసభ్యులు గొండు. శంకర్



గార, జూన్ 16, మేజర్‌న్యూస్: ఆరోగ్యకరమైన సమాజానికి "యోగా" అవసరమని శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. చారిత్రిక ప్రదేశాలలో ఒకటైన గార మండలం శ్రీకూర్మం గ్రామంలో నెలరోజుల యోగాంధ్ర వేడుకలలో భాగంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు యోగా సాధకలతో తో కలిసి యోగాంధ్రాలో పాల్గొన్న శాసనసభ్యులు గొండు. శంకర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెల రోజుల పాటు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ శ్రీకాకుళంలో యోగాంధ్రను పండగలా నిర్వహిస్తున్నామని, జూన్ 21న విశాఖపట్నంలో రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారన్నారు. ఆరోగ్యకరమైన, ఆనందకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు యోగా చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారని, మన శరీరం, మనసును ఆధీనంలో ఉంచుకునేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. యోగాను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కేంద్ర మంత్రి.రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు.అచ్చంనాయుడు, జిల్లా కలెక్టర్ తోపాటు, అధికారులు చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు, మంత్రి నారా. లోకేష్ , ఉప ముఖ్యమంత్రి కొణిదెల .పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి .రామ్మోహన్ నాయుడుల పై అపారమైన నమ్మకంతో, దేశ ప్రధాని నరేంద్ర మోడీ, యోగాంధ్ర వేడుకను విశాఖపట్టణములో నిర్వహిస్తున్నారన్నారు. భారతీయ జీవన విధానంలో యోగా భాగమైందని, యోగాతో ఒత్తిడిని జయించి, శారీరక, మానసిక ఆరోగ్యం సొంతమౌతుందని, బలం, వశ్యత, సమతుల్యతను ఇస్తుందని, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల జిల్లా అధికారులు, అనధికారబృందం, స్థానిక ప్రజలు, యోగ శిక్షకులు, యోగ సాధకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత

### నారాలోకేష్‌కు పరిచయం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జూన్ 16, మేజర్‌న్యూస్: విశాఖపట్నంలో ఈ నెల 21 పెద్ద ఎత్తున నిర్వహించ నున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ఏర్పాట్లును పర్యవేక్షించేందుకు సోమవారం విశాఖపట్నం వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు టెక్కలి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పరిచయం చేశారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. తెలుగు దేశం పార్టీకి వెన్నెముక కార్యకర్తలేనని ఈ సందర్భంగా నాయకులను అభినందించారు.

# వెన్నుపోటు పుస్తకావిష్కరణ...

## కూటమి ఏడాది పాలన మోసపూరితం - నాడు మామకు నేడు ప్రజలకు చంద్రబాబు వెన్నుపోటు - ఉచిత ఇసుకతో నాయకుల వ్యాపారం - వీధి వీధినా బెల్ట్ షాపులతో ఏరులై పారుతున్న మద్యం - అశాంతి, అరాచకం, ఆటవిక పాలన కూటమి సొంతం - మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్




నరసన్నపేట, జూన్ 16, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని వైఎస్ఆర్‌సిపి పార్టీ కార్యాలయంలో కూటమి ఏడాది పాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో అధికారం కోసం హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వ నేతలు వాటిని అమలు చేయడంలో తాత్సారం పాటిస్తూ, నాయకుల పైన ప్రజల పైన కక్ష సాధింపులు చర్యలకు పాల్పడుతున్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసపూరిత విధానాలతో పాలన సాగిస్తున్న చంద్రబాబు నాయుడు కు సహజంగానే వెన్నుపోటు అలవాటని, మామతో మొదలైన వెన్నుపోటు నేడు ప్రజలకు కూడా తగిలిందని ధర్మాన అన్నారు. గత వైసిపి పాలనలో సంక్షేమము, అభివృద్ధి, సుస్థిరత శాంతిభద్రతలు నిబద్ధతతో కూడిన పాలన అందిస్తే నేటి కూటమిపాలన ఇసుక దోపిడి మద్యం దోపిడీలతో కొనసాగుతుందన్నారు. వీధి వీధి నా బెల్ట్ షాపులు నడుపుతూ, మద్యం వ్యాపారులుగా కూటమి నాయకులకు ప్రజా ఆరోగ్యాన్ని దోపిడీ చేస్తున్నారన్నారు. ఉచిత ఇసుక పేరుతో నాయకులు వ్యాపారం చేస్తున్నారని, టిడిపి నాయకులకు కార్యకర్తలకు ఇసుక దోపిడీ అలవాటైపోయిందని ధర్మాన దుయ్యబట్టారు. ఒక సంవత్సర కాలముగా కూటమి ప్రభుత్వం చేస్తున్న పాలన ప్రజలు గమనించారని చెప్పిన హామీలు అమలు పరుస్తారేమో అని ఎదురు చూశారని, నేటికీ 50 సంవత్సరాలకు ఓల్డ్ ఏజ్ పెన్షన్, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మొదలగు హామీలు అమలు చేయలేదని మిగిలిన నాలుగు సంవత్సరాలైనా సంక్షేమ పాలన అందించాలని ధర్మాన కృష్ణ దాస్ అన్నారు.

జగన్, చంద్రబాబు పాలనకు తేడాలు : ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో అమలకు జగన్మోహన్ రెడ్డి తన పాలనలో ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, నాటి ప్రభుత్వం వ్యవసాయం విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తూ, అర్హత కలిగిన ప్రతి పేదవారికి తప్పనిసరిగా సంక్షేమం అందించాలనే సంకల్పంతో నిబద్ధత కలిగిన పాలనందించి. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ప్రజా సంక్షేమ పాలన అందిస్తే, నేటి కోటిమ ప్రభుత్వం దానికి భిన్నంగా అశాంతి, అరాచకము, ఆటవిక పాలన, క్షీణించిన శాంతి భద్రతలు, ప్రజలను నాయకులను వేధింపులకు గురి చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తూ, చిరుద్యోగులపై దాడులు చేస్తూ, ఇచ్చిన హామీలు అమలు పరచక ప్రజలకు వెన్నుపోటు పొడిచే పాలన కొనసాగుతుందని ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీలు ఆరంగి మురళీధర్, ముద్దాడ బైరాగి నాయుడు, వాన గోపి , జడ్పిటిసి చింతు రామారావు, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, పొందర కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజాపు అప్పన్న, సుదా మాజీ చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్తా, తోపాటు నాలుగు మండలాల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యవర్గాలు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తాళం వేసి ఉన్న ఇల్లే టార్గెట్..!

### పేటలో రెండిళ్లలో దొంగతనాలు





నరసన్నపేట, జూన్ 16, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలో సౌభాగ్య లక్ష్మీ కల్యాణ మండపం సాయి నగర్ ప్రాంతాలలో రెండిళ్లలో చోరీలకు పాల్పడ్డ దొంగలు. తాళం వేసి ఉన్న గృహాలను టార్గెట్ చేస్తూ, దొంగలు నరసన్నపేట పట్టణంలో ఇటీవల దొంగతనాలకు పాల్పడు తున్నారు. గనగల రాంబాబు, దుంగ రామారావు ఇళ్లలో ఆదివారం అర్ధరాత్రి తర్వాత దొంగతనాలు జరిగినట్టు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసన్నపేట ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలోని సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్ రప్పించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నరసన్నపేట పట్టణంలో ఇటీవల దొంగతనాలు పెరగడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ పహారా పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## విద్యార్థి భవిష్యత్తుకు విద్యార్థి మిత్ర : కత్తిరి వెంకటరమణ



సారవకోట, జూన్ 16, మేజర్‌న్యూస్: సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభమైన రోజు నుంచే రూ. 2,279 కోట్లు విలువ గల నాణ్యమైనవి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థికి పాఠ్య పుస్తకములు, యూనిఫారం, షూ, బెల్టు ఇవ్వటం'లో భాగంగా స్థానిక శాసనసభులు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు నేడు సారవకోట మండలం గుమ్మపాడు ప్రాథమిక పాఠశాలలో 33 మంది విద్యార్థులకు అందించడం జరిగిందని వెంకటరమణ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో ఎటువంటి ప్రచార ఆర్భాటం లేకుండా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సంకల్పముతో విద్యార్థుల భవిష్యత్తుపై అందిస్తున్న నాణ్యమైన 'విద్యామిత్ర' కిట్స్ కానుకలను పంపిణీ రాష్ట్రమంతటా పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వం చేస్తున్న బృహత్తర కార్యక్రమాన్ని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ హనుమంతు రేష్మా వెంకటరమణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన ప్రముఖులు







**విశాఖపట్నం, జూన్ 16, మేజర్ న్యూస్:** జూన్ 21న నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించేందుకు విశాఖ నగరానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు సోమవారం విశాఖపట్నం విమానాశ్రయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ప్రథమ పౌరుని హెూదాలో ఆయనకు ఘన స్వాగతం పలికారు.

అలాగే యోగాంధ్ర సమీక్షలో పాల్గొనడానికి సోమవారం విశాఖ వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడుకు ఎయిర్ పోర్టులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్వాగతం పలికారు.

విశాఖపట్నం వేదికగా జరగబోయే యోగాంధ్ర 2025 సన్నాహ కార్యక్రమాలకు పర్యవేక్షించడానికి నేడు విశాఖపట్నం విచ్చేసిన సీఎం చంద్రబాబుకు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఘన స్వాగతం పలికారు.

## వీధి విక్రయదారుల నగర కమిటీ అనధికారుల సభ్యత్వానికి దరఖాస్తులు స్వీకరణ

**విశాఖపట్నం, జూన్ 16, మేజర్ న్యూస్:** వీధి విక్రయ దారుల నగర కమిటీ అనధికారుల సభ్యత్వం కొరకు దరఖాస్తులను ఆహ్వానించడమైనదని జోన్– 4 జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. వీధి విక్రయదారుల చట్టం 2014 జీవో నెంబర్ 137 ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో వీధివిక్రయ దారుల నగర కమిటీలో నలుగురు అనధికార సభ్యులను వివిధ వ్యాపార వృత్తికి చెందినవారు మరియు నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ ఎంపిక/నామినేషన్ విధానం ద్వారా మూడు సంవత్సరాల కాల పరిమితి గల కమిటీని ఎంపిక చేయుటకు స్ట్రీట్ వెండర్ అసోసియేషన్స్, మార్కెట్ అండ్ ట్రేడ్ అసోసియేషన్, రిజిస్టర్ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్, కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్ లైక్ టౌన్ లెవెల్ ఫెడరేషన్ లీడర్, నివాసిత సంక్షేమ సంఘం నుంచి దరఖాస్తులు ఆహ్వానించడమైనదని, ఈ దరఖాస్తులను నోటిఫికేషన్ ఇచ్చిన 07 రోజులలో రిజిస్టర్ పోస్టు ద్వారా గాని నేరుగా యు సి డి విభాగం 4 వ జోన్ సూర్య భాగ్ జీవీఎంసీ కార్యాలయము నందు గల డ్రాప్ట్ బాక్స్ లో తేదీ జూన్ 17, 2025 నుండి జూన్ 18, 2025 సాయంత్రం 5 గంటలు లోగా దాఖలు చేయవలెనన్నారు. దరఖాస్తు నమూనా ఇతర వివరాలు http://www.gvmc.gov.inలో లేదా అన్ని సచివాలయాలలో మరియు జీవీఎంసీ నాలుగవ జోన్ కార్యాలయంలో పొందవచ్చు అన్నారు పూర్తి వివరాలకు కార్యాలయం పని దినాలలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ (యు సి డి) కె.పద్మావతిని సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# బుచ్చిరాజుపాలెంలో భారీ కబ్జా

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

పేదోళ్లు గూడు కోసం,అసైన్డ్ భూముల్లో గుడిసెలు వేస్తే అధికారులు నానా హంగామా చేసి వాటిని తొలగించి కేసులు పెట్టి జైలుకు పంపుతారు. అలాంటిది కోట్లకు పైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని ఒకరు కబ్జా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు మొదలు పెట్టడం చూస్తే, జీవీఎంసీ అధికారులు ఇటు వైపు కన్నెత్తి కూడా చూడరు. కబ్జాదారులు అధికారుల మధ్య కుదిరిన రహస్య ఒప్పందంలో భాగంగా భారీగా ముడుపులు చేతులు మారుతూ ఉండటం వల్ల విశాఖలో అడ్డగోలుగా అక్రమణ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. బుచ్చిరాజుపాలెం సర్వే నెంబర్ 2/1 లో ఇదే తరహాలో అక్రమ నిర్మాణం జోరుగా కొనసాగుతుంది. స్థానిక తహసిల్దార్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణం పై వచ్చిన ఫిర్యాదులపై స్పందించి మళ్లీ సర్వే చేయించగా ఆ నిర్మాణం తప్పుడు సర్వే నంబర్ 2/2లో నిర్మాణం చేపడుతున్నట్లు నిర్ధారణ అయింది. టౌన్ సర్వేయర్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు అక్రమ నిర్మాణం చేపడుతున్న వ్యక్తితో లాలూచీపడి ఆ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. తప్పుడు సర్వే నంబర్ తో ప్రభుత్వ బంజర భూముల్లో భారీగా భవనం బహిరంగంగా నిర్మిస్తున్నప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా స్పందించకుండా ప్రేక్షకపాత్ర వహించడం పై పలువురు అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

గోపాలపట్నం తహశీల్దార్ కు విషయం అంత తెలిసినప్పటికీ కూడా మళ్లీ తనకు ఏమీ తెలియనట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు అక్రమ నిర్మాణాలు జరుగుతున్న భూమిపై డిజిటల్ సర్వే నిర్వహించారు.ఆ సర్వేలో కూడా తప్పుడు అనుమతులతో ఆ భవనం నిర్మిస్తున్నట్లు నిర్ధారణ అయింది.విశాఖలో ఇది ఒక్క భవనం మాత్రమే కాదు చాలా ప్రాంతాలలో పరిశుద్ధ భూములను కొందరు స్థానిక నేతలు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. కొంతమంది ఆక్రమించుకుని ప్లాట్లుగా వేసి అమ్ముతున్నారు.కొనుగోలు చేసిన వ్యక్తులు చుట్టూ పరదాలు కట్టి గుట్టుచప్పుడు కాకుండా ఇళ్ల నిర్మాణాలు సాగిస్తున్నారు. గోపాలపట్నంలోని బుచ్చిరాజుపాలెం లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం విషయమై

ఎన్నో ఆరోపణలు మరెన్నో ఫిర్యాదులు ఉన్నప్పటికి కూడా కబ్జా చేసిన స్థలంలో అక్రమ నిర్మాణం ఆపకుండానే పనులు పూర్తి చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతుంటే మున్సిపల్ అధికారులు చోద్యం చూడటం వెనుక పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారినట్లు తెలుస్తోంది.ఇంతకు ప్రభుత్వ ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన ఘనుడు ఎవరు?అనేది ప్రశ్నగా మారింది.ప్రభుత్వ అధికారులకు ఈ విషయం తెలియకుండా భారీగా అంత భవనాన్ని నిర్మించారంటే దీని వెనక చాలా పెద్ద తలకాయలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇక్కడ ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వ్యక్తి, ఓ రాజకీయ నాయకుడు పేరు చెప్పడం,సదరు నాయకుడికి సైతం ఈ విషయం తెలువకపోవడం గమనార్హం.ఇక్కడ ప్రభుత్వ బంజరు భూమిని కబ్జా చేసిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరి విడ్డూరం.దొంగ సర్వే నంబర్లతో ప్రభుత్వ బంజరు భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తిపై గతంలో పలు ఆరోపణలు ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. సదరు వ్యక్తి కబ్జాలపై ప్రత్యేక విచారణ వేయాల్సిందిగా నగర ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### తప్పుడు రికార్డులతో కబ్జా?..

మునిసిపాలిటీలు, మండల కేంద్రాల పరిధిలో ఉన్న భూముల ధరల రేట్లు భారీగా పెరిగాయి. ప్రస్తుతం వీటి విలువ వందల కోట్ల రూపాయాల్లో ఉంటుంది. పట్టణాలు, గ్రామాల విస్తరణతో ఈ భూములపై వంక్రమార్కులు కన్నేస్తున్నారు.కొన్ని భూముల్లో ఇళ్ల నిర్మాణాలు కూడా జరిగాయి.మరికొన్ని చోట్ల భూమి యజమానులు తమకు అమ్మినట్లు భూముల రికార్డులను సృష్టించి ఆ ఆక్రమించుకుంటున్నారు. భూములు ధరలు గణనీయంగా పెరగడంతో కొన్ని 'చోట్ల దానంగా ఇచ్చిన భూముల అసలు వారసులు రంగ ప్రవేశం చేసి అవి తమ భూములని నానా హడావుడి చేస్తున్న అందరికీ తెలిసిందే. ఇప్పుడు ప్రభుత్వ బంజరు భూమిలో తప్పుడు సర్వే నంబర్లు చూపించి ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తి పై మాత్రం అధికారులు మెతకవైఖరి ప్రదర్శిస్తూ అతనికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. జీవీఎంసీ అధికారులు అయితే చాలా అనుకూలంగా వ్యవహరిస్తున్నారు.

అసలు వారికి అనుమతులు ఇచ్చింది ఎవరు ? ఫిర్యాదులు వచ్చినప్పటికీ పట్టించుకోకుండా తాత్సారం చేసిన అధికారులు ఎవరు ?

ఈ వ్యవహారంలో అక్రమ నిర్మాణదారుల నుంచి భారీగా ముడుపులు తీసుకున్న వ్యక్తులు ఎవరు ? ఈ వ్యవహారంలో బ్రోకర్లుగా వ్యవహరించింది ఎవరు ? అనేది తెలియాల్సి ఉంది.అయితే ఇప్పటికే బుచ్చిరాజుపాలెం లో అక్రమ నిర్మాణం చేపడుతున్న వ్యక్తి స్థానిక రాజకీయ నాయకులు మద్దతు కూడగట్టుకునేందుకు, కొందరు మీడియా వారి సహకారంతో అధికారుల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.ఏదైనాప్పటికీ కూడా తప్పుడు సర్వే నెంబర్లతో ప్రభుత్వ బంజరు భూమిని ఆక్రమించి అక్కడ అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై ప్రభుత్వం కచ్చితంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మెట్రో కి భూ సేకరణ

**(మేజర్ న్యూస్, విశాఖ బ్యూరో)**

విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం కోసం శర వేగంగా అడుగులు పడుతున్నాయి. అందులో భాగంగానే సోమవారం భూ సేకరణపై ప్రత్యేక బృందం క్షేత్ర స్థాయి పరిశీలనకు రంగంలోకి దిగింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం 46.23 కిలోమీటర్ల మేర జరుగనుంది. అందుకు అవసరమయ్యే భూ సేకరణపై పూర్తి స్థాయిలో పరిశీలన చేసింది. ఈ ప్రాజెక్టు కోసం గాజువాక మండలంలో వడ్లపూడి, చిన్న గంట్యాడ, గాజువాక, మింది, అక్కిరెడ్డిపాలెం, తుంగ్లాం గ్రామాలు, గోపాలపట్నం మండలంలో గోపాలపట్నం, బుచ్చిరాజుపాలెం, మర్రిపాలెం, కప్పరాడ గ్రామాలు, విశాఖపట్నం పట్టణ మండలంలో దొండపర్తి, అల్లిపురం, కంచరపాలెం, రేసపువానిపాలెం, మద్దిలపాలెం, వెంకోజీపాలెం గ్రామాలు, విశాఖపట్నం గ్రామీణ మండలంలో చినగదిలి, ఎండాడ, పోతినమల్లయ్య పాలెం, మధురవాడ గ్రామాలు, జోన్ 3 లలో అల్లిపురం వార్డు, వాల్తేరు వార్డులు, జోన్ 4లో పోర్టు వార్డు, గోడే వారి వార్డు, మార్కెట్ యార్డ్, అల్లిపురం వార్డులు జోన్ 5 లో అల్లిపురం మీదుగా అల్కెన్మెంట్ తయారు చేసేందుకు ఎంపిక చేశారు. ఈ నిర్మాణానికి గాను 9.22 ఎకరాల పట్టా భూమిని, 87 ఎకరాలు ప్రభుత్వ భూమిని భూసేకరణ ద్వారా సేకరించాల్సిన అవసరాన్ని గుర్తించారు. నూతన భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూ సేకరణకు ముందుగా సామాజిక ప్రభావ అంచనా నివేదికను తయారీ చేయాల్సి ఉంది. ఈ నివేదికను తయారు చేయుటకు భూ సేకరణ మరియు ఆర్ అండ్ ఆర్ కమిషనర్, జిల్లా కలెక్టర్ హరేంధిరా ప్రసాద్ నియమించిన రైజెస్ అనే ఎస్ఐఏ బృందం సోమవారం భూ సేకరణకు కావల్సిన భూములను నష్టపోయే గృహ, వ్యాపార నివాసాలను పర్యవేక్షించడం జరిగింది. నష్ట పోయే నిర్వాసితులను కలిసి వారియొక్క సామాజిక, ఆర్థిక, సాంఘ్భీక స్థితి గతులను తెలుసుకొని సర్వే చేసి వారి వివరాలను నమోదు చేసుకోవడం కోసం ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది.ఈ ఫీల్డ్ ఇన్స్పెక్షన్ కార్యక్రమం లో ఎస్ఐఏ బృంద సామాజిక నిపుణులు పి దేవరాజు మాట్లాడుతూ నూతన భూ సేకరణ చట్టం 2013 ప్రకారం ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగిందనీ, నిర్వాసితులు సామాజిక , ఆర్థిక, సాంఘిక సర్వే కు సహకరించాలని తెలపడం జరిగింది. అలాగే నిర్వాసితులు, ప్రజలు ఈ ప్రాజెక్ట్ పైన తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు ప్రజాభిప్రాయ సేకరణలో తెలపాలని అన్నారు. తమ అభిప్రాయాలు, సలహాలు రికార్డు చేసి రిపోర్ట్ తయారు చేసి జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మెట్రో ప్రాజెక్ట్ డిప్యూటీ తహసీల్దార్ పద్మావతి , సర్వేయర్ శ్రీనుబాబు హాజరయ్యారు. అలాగే రైజెస్ సామాజిక నిపుణులు సభ్యులు శ్రీనివాస్ మరియు మెట్రో రైలు ప్రాజెక్ట్ ఇంజినీర్ లక్ష్మణ్ రెవిన్యూ సిబ్బంది, భూ నిర్వాసితులు, గ్రామ ప్రజలు పాలొన్నారు.

## పల్లాను పరామర్శించిన మంత్రి పార్థసారధి



**విశాఖపట్టణం, జూన్ 16, మేజర్ న్యూస్:** రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి కాలం చెల్లిన నేపథ్యంలో సోమవారం ఉదయం సీతంపేటలోని పల్లా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లిన మంత్రి పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం కాసేపు పల్లా శ్రీనివాసరావుతో మాట్లాడారు. ఆయన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. మంత్రి వెంట సమాచార పౌర సంబంధాల శాఖ జేడీలు కిరణ్ కుమార్, వి. మణిరామ్, డీడీ డి. రమేష్ ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పద్మావతి



**పార్వతీపురం, జూన్ 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం లో గల డోకిశీల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుఆకస్మికంగా జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి తనికిచేసారు. రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఎనీమియా యాక్షన్ కమిటీ మీటింగ్ ప్రతినెల మొదటి బుధవారం మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల ప్రతి సచివాలయంలో తప్పనిసరిగా జరిగేలా చూడాలన్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడి క్రియేట్ చేయాలని అన్నారు.తక్కువగా ఉన్న ఇండికేటర్స్ ను ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.క్షేత్ర స్థాయిలో ఫీవర్ సర్వే పక్కాగా చేపట్టి జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం డీకే పట్టణం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ సందర్శించి జననీ మిత్ర అప్లికేషన్ ఎలా జరుగుతుందని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఐశ్వర్య. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు
# ధృవీకరణతోనే మేలు
### మామిడి, జీడి, పసుపు, అల్లం పంటలకు సర్టిఫికేషన్
### జట్టు ట్రస్ట్ కార్య నిర్వహణాధికారి యస్. ప్రహరాజ్



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 16 (మేజర్ న్యూస్):** ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు ధ్రువీకరణతోనే మేలు జరుగుతుందని జట్టు సంస్థ కార్యనిర్వహణాధికారి ఎస్.ప్రహరాజ్ తెలిపారు. మండలంలోని ఆదితల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు 563 మంది మా తోట రైతులకు మామిడి, జీడి, పసుపు, అల్లం పంటలకు సర్టిఫికేషన్ పై పది రోజుల శిక్షణ కార్యక్రమం నేటితో ముగిసింది. ఈ సందర్భంగా హాజరైన ప్రహరాజ్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ, రైతు సాధికార సంస్థ సహకారంతో, జట్టు సంస్థ పర్యవేక్షణలో, ఆధితల్లి ఎఫ్.పీ.సి. నిర్వహణలో అమెరికాకు చెందిన రైన్ ఫారెస్ట్ అలియన్స్ సంస్థ మామిడి, జీడి, పసుపు,మరియు అల్లం పంటలకు సర్టిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో గుమ్మలక్షిపురం మండలంలో 27 గ్రామాలకు చెందిన రైతులకు ధ్రువీకరణ చేయడం నిజంగా అభినందించదగ్గ విషయమన్నారు. రైతులు పండించే పంటలు ప్రైవేటు వర్తకులు, దళారుల నుండి నష్టపోవడం జరుగుతుందన్నారు. ఇలా కాకుండా ఆర్థికంగా ఎదగడానికి, ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో మార్కెట్ చేయడానికి ఈ సర్టిఫికేషన్ ఒక దిక్సూచిలా రైతులకు ఉపయోగపడుతుందన్నారు. రైతులు ఏ విధమైన రసాయనిక ఎరువులు- పురుగుమందులు వాడకుండా సహజ వనరులను ఉపయోగించుకొని పంటలు పండించాలన్నారు. రైతులు పండించే పంటలకు బార్ కోడ్ సిస్టం ఇవ్వడం జరుగుతుందని, ఫలితంగా ప్రొడక్ట్ ఎక్కడి నుండి ఎటువంటి సుస్థిర వ్యవసాయ విధానాలతో పంపిచారో సులువుగా తెలుసుకోవచ్చని అన్నారు.అందువల్ల వినియోగదారులు సురక్షిత ఆహారం కొనుక్కునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పండ్ల తోటలలో పసుపు ,అల్లం మొదలగు పంటలు ఎక్కువగా వేసుకుని మార్కెట్ చేయడానికి అందరూ సంసిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.నూకం నాయుడు, ఆది తల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో పేకాపు మురళి, డైరెక్టర్ ఎం. పువ్వుల ప్రసాదు, ఆర్ వై ఎస్ ఎస్ మండల ఇన్చార్జి ఎం. సీతారాం, మాస్టర్ ట్రైనర్ జి.నిర్మల,ఇన్ టెర్న్ ప్రతినిధి నీరజ పటేల్ శిక్షణను పర్యవేక్షించారు. మాస్టర్ ట్రైనర్స్ గోల్లు మురళీ మోహన్, జి. గోవింద్,యం. గౌరీ శంకర్,వీ. సన్యాసి రావు, జి.ప్రశాంత్, జీవ కొ ఆర్డినేటర్ జి. ప్రభోదు, తదితరులు పాల్గొన్నారు.




## రహదారి పనులు తొందరగా పూర్తి చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 16 (మేజర్ న్యూస్):** కురుపాం బస్టాండ్ ఆవరణలో చేపడుతున్న రహదారి విస్తరణ పనులను తొందరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. రహదారికి ఇరువైపులా కాలువలను పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నిర్మాణంలో ఉన్న కాలువలను పరిశీలించారు. అలాగే గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు కొండయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఆర్ అండ్ బి జె.ఈ సుశీల, ఇంచార్జ్ ఈఓపిఆర్డి వెంకట నాయుడు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో సమస్యలను పరిష్కరించాలి: ఏఎస్పీ అంకిత



**పార్వతీపురం, జూన్ 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆదేశాల మేరకు, పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త,అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 24 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ ఆదామ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసీడర్లకు బూట్లు, హెల్మెట్, మెడికల్ కిట్లు పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, జోన్ 16 (మేజర్ న్యూస్):** ప్రతిరోజు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్న గుమ్మలక్ష్మీ పురం గ్రామ సచివాలయంలో గ్రీన్ అంబాసిడర్లకు గుమ్మ లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా సోమవారం ఒక్కొక్కరికి షూస్, హెల్మెట్, రెండు రకాల గ్లౌజులు, మాస్కులు, మెడికల్ కిట్టు, కళ్లద్దాలు మరియు షర్టులను సర్పంచు గౌరీశంకర్రావు అందించారు. పంచాయతీలో ప్రతిరోజు తడి చెత్త పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డులకు తరలించే నేను అంబాసిడర్లకు ఎటువంటి అనారోగ్యం తల ఎత్తకుండా ఉండేందుకు గాను ఇవి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ లు బిడ్డిక ఇందుమ, నిమ్మక అనంతు పాల్గొన్నారు.

## తల్లికి వందనం మున్సిపల్ కార్మికులకు వర్తింపచేయాలి



**పార్వతీపురం, జూన్ 16, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం విడుదల చేసిన "తల్లికి వందనం" పథకం మున్సిపల్ కార్మికులకు అనర్హులుగా గుర్తించడం అన్యాయమని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. సోమవారం పార్వతిపురం స్థానిక జిల్లా కలక్టరేట్లో పిజీఆర్ఎస్ నిర్వహిస్తున్న డిఆర్ఓ కె.హేమలతకు, సిఐటియు నాయకులు కార్మికులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి బి.వి.రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో 48 వేల మంది మునిసిపల్ ఇంజనీరింగ్ మరియు పారిశుధ్య కార్మికుల పిల్లలకు తల్లికి వందనం నిధులు జమ చేయకుండా కార్మికులందరినీ కూటమి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఇది ప్రభుత్వ పాలన పట్ల తీవ్ర అసంతృప్తికి గురి చేస్తుందని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపజేస్తామని ప్రభుత్వాలు హామీలు ఇచ్చిందని, ఇంజనీరింగ్ కార్మికులు చాలీ చాలని వేతనాలతో బతుకుతున్న తమ కుటుంబాలకు కూడా సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకే కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అమలుచేస్తామని తెలుగుదేశం కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందని కానీ, ఆచరణలో వచ్చేటప్పటికి అందుకు భిన్నంగా కార్మికుల పిల్లలకు మొండి చేయి చూపారని తెలిపారు. తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులతో పాటు స్కీం వర్కర్లందరికి కూడా తల్లికి వందనంతో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలని వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ శంకర్రావు సిహెచ్. సింహాచలం, ఎన్.మల్లేష్ బి.రాజేష్, ఎం.శివ, మాధవ, పాపమ్మ, ఇప్పలమ్మ, వసంత, భాగ్యలక్ష్మి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## ఏఎంసి చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 16 (మేజర్ న్యూస్):** కురుపాం ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారని,ఈ విషయం తెలుసుకుని సోమవారం ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కళావతి స్వగ్రామమైన లక్కగూడ కి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలూరు శ్రీనివాసరావు, లక్క గూడ బుత్ ఇంచార్జ్ రాజేష్, స్థానిక నాయకులు గౌడు భాస్కర్, తదితరులు ఉన్నారు.

## బదిలీపై వచ్చి విధులలో చేరిన ఉపాధ్యాయులు



**సీతానగరం జూన్ 16 మేజర్ న్యూస్ : ఇటీవ**ల జరిగిన ఉపాధ్యాయ బదిలీల లో బదిలీపై వివిధ మండలాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులను స్థానిక ఎమ్మార్సీలో మండల విద్యాశాఖ అధికారులు జి. సూరిదేముడు, ఎం వెంకటరమణలు విధుల్లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిణి సూరి దేముడు మాట్లాడుతూ సీతానగరం మండలం నుండి అదే మండలంలో పాఠశాలల కు బదిలీ ఐన ఉపాధ్యాయుల సంఖ్య16 మరియు సీతానగరం మండలం లో పనిచేస్తూ ఇతర మండలాలకు బదిలీ అయిన ఉపాధ్యాయుల సంఖ్య 27మంది ఇతర మండలాల నుండి సీతానగరం మండలానికి బదిలీ పై వచ్చిన ఉపాధ్యాయుల సంఖ్య 10 మంది మరియు ఉన్నత పాఠశాలల లో క్లస్టర్ ఉపాధ్యాయులుగా 12 మంది విధులలో చేరారని తెలిపారు. మొత్తంగా మండలంలో 65 మంది ఉపాధ్యాయులు విధులలో చేరారని తెలిపారు. మండలానికి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థుల సంఖ్యను పెంచాలని మండల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులతో పాటు ఉపాధ్యాయ సంఘాలకు సంబంధించి యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి. శ్రీనివాసరావు, బి. ప్రసాద రావు ఏపీటీఎఫ్ అధ్యక్షులు పి. సత్యనారాయణ పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి కె. అప్పుడుదొర మరియు సీఆర్పీలు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.శారు. లేకుంటే భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ శంకర్రావు సిహెచ్. సింహాచలం, ఎన్.మల్లేష్ బి.రాజేష్, ఎం.శివ, మాధవ, పాపమ్మ, ఇప్పలమ్మ, వసంత, భాగ్యలక్ష్మి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిమర్ల మండల వ్యవసాయాధికారిగా శ్రీలక్ష్మి బాధ్యతలు స్వీకరణ



**నెల్లిమర్ల, జూన్ 16, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండల వ్యవసాయా ధికారిగా పి శ్రీలక్ష్మి సోమ వారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈమె విజయ నగరం భూసార కేంద్రంలో పనిచేసి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎఓ గా విధులు నిర్వహించిన ఎం.పూర్ణిమ జామి మండలానికి బదిలీపై వెళ్లారు. అలాగే వేపాడలో ఎఇఓగా విధులు నిర్వహించిన బి రమేష్ నెల్లిమర్ల బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఎం పూర్ణిమని సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో ఎఇఓ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ఏడాది పాలనపై వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో పుస్తక ఆవిష్కరణ



**పార్వతీపురం, జూన్ 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నాడు కూటమి ఏడాది పాలనపై నియోజకవర్గ స్థాయిలో ప్రజా ప్రతినిదులు, నాయకులతో కలిసి పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోగారావు మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్మిస్తే చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైనది అన్నారు. ఏడాదిగా విధ్వంసకర పాలనకు ప్రతీకగా "వైయస్ జగన్ అంటే నమ్మకం – చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకం ద్వారా గడిచిన ఏడాది పాలనా కాలంలో రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో ఒక అరాచకాన్ని సృష్టించారు అన్నారు. గత వైయస్ జగన్ పాలన అంటే నమ్మకం గుర్తుకు వస్తే, ఇప్పుడు చంద్రబాబు కూటమి పాలనలో ప్రజలకు పొడిచిన వెన్నుపోటే గుర్తుకు వస్తుంది. రాష్ట్రంలో ఏడాది కాలంగా వ్యవస్థల నిర్వీర్యం నుంచి ప్రజాస్వామ్య విధ్వంసం వరకు ఈ పుస్తకంలో ప్రతీ అంశం పొందుపరచడం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలు, పురపాలక సంఘం పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, పాలవలస మురళీకృష్ణ, బొంగు చిట్టి రాజు కొండపల్లి బాలకృష్ణ, జడ్పీటీసీలు అలజంగి రవి కుమార్, బలగ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు సిద్దా జగన్నాధం, బి రవికుమార్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ శ్రీనివాసరావు, జిల్లా మేధావుల ఫోరం అధ్యక్షులు పి ఏస్ అర్ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మడక విశ్వనాథం, రాష్ట్ర వ్యవసాయ అనుబంధ విభాగం కార్యదర్శి యాంద్రాపు తిరుపతి రావు, ప్రచార విభాగం కార్యదర్శి బీ వాసుదేవరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గొర్లి మాధవరావు, ఐటి విభాగం అధ్యక్షులు ధ్వారపురెడ్డి గణేష్, ఎంపీటీసీ బడే రామారావు, సర్పంచ్ చేరుకుబిల్లి బంగారమ్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ డిపో వద్ద ధర్నా




**పాలకొండ, జూన్ 16, మేజర్ న్యూస్:** ఏపిపిటిడిలో అధికారుల నిరంకుశ వైఖరి పట్ల నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పాలకొండ డిపో దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన్యం జిల్లా కార్యదర్శి కే శంకర్రావు హాజరై మాట్లాడుతూ మన్యం జిల్లాలో ఉద్యోగుల అక్రమ సస్పెన్షన్లు మరియు అక్రమ బదిలీలు పట్ల ఆందోళన వ్యక్తం చేశారు గ్యారేజ్ లో సరియైన స్పేర్ పార్టు లేక బస్సులు ఎక్కడ పడితే అక్కడ ఆగి పోతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గా వ్యవహారంగా వుంది అని తెలిపారు ఉద్యోగులకు పనిష్మెంట్ విషయంలో 1/2019 సర్కులర్ ను విజయనగరం జోన్ లో అమలు చేయడం లేదని స్పష్టం చేశారు అలాగే సమస్యలు పరిష్కారం కాకపోతే ఈ నెల 25-06-2025 తరువాత ఎపుడైనా సమ్మెలోకి వెళ్లడం జరుగుతుంది అని తెలిపారు కార్యక్రమంలో మన్యం జిల్లా ఉపాధ్యక్షుడు పి ఎల్ రావు.సిసియస్ డెలికేట్ ఎం వైకుంఠం.యం ఆర్ మూర్తి.బి వి రమణ వై నీలయ జే యస్ చలం ఎ క్రిష్ణ జి విపి రాజు తదితరులు పాల్గొన్నారు.యం లోకి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లకు వర్షపు నీరు చేరుతుంది కావున ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే జోగారావుకు కృతజ్ఞతలు



**పార్వతీపురం, జూన్ 16, మేజర్ న్యూస్ :**ఇటీవల పార్వతీపురం మండలం వైసిపి పార్టీ యువజన అధ్యక్షులుగా నియామకమైన ఉరిటీ అప్పల నాయుడు సోమవారం క్యాంప్ కార్యాలయంలో స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ని మర్యాదపూర్వకంగా కలుసుకొని పార్టీకి ఎంతగానో సేవ చేసుకునేందుకు తనకు గొప్ప అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ కి తన జీవితాంతం రుణపడి ఉంటానని, పార్టీ అభివృద్ధి కొరకు మరింత పాటుపడుతూ మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ని గెలిపించు కునేందుకు తన వంతుగా శక్తివంచన లేని కృషి చేయడం జరుగుతుంది అని అప్పల నాయుడు తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే జోగారావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేయగా ఆయన యువజన అధ్యక్షుడికి అభినందనలు తెలుపుతూ రానున్న రోజుల్లో యువజన విభాగం చాలా కీలకంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ ప్రజల పక్షాన నిలిచే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిదులు, పార్టీ ప్రతినిదులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకొండ హౌసింగ్ ఏఈగా సుధారాణి



**పాలకొండ, జూన్ 16, మేజర్ న్యూస్:** పాలకొండ హౌసింగ్ ఏ ఈ గా యు.సుధారాణి సోమవారం బాధ్య తలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేసించిన లక్ష్యాలను చేరుకుంటామని తెలిపారు. మండలం లో రూరల్ నందు అన్నీ స్కీమ్ ల నందు కలిపి 783 ఇళ్లకు 248 ఇల్లు పూర్తి అయ్యాయని మిగిలిన 535 ఇళ్ల లో 12 పునాది ముందు దశలోనూ 70 పునాది మరియు లింటెల్ దశ లోనూ 12 రూఫ్ లెవెల్ లోనూ 24 శ్లాబ్ దశలలోను నిర్మాణం ఇంకా ప్రారంబించనివి 417 ఉన్నా యని తెలీపారు. అర్బ న్ నందు అన్నీ స్కీమ్ ల నందు కలిపి 2405 ఇళ్లకు 1396 ఇల్లు పూర్తి అయ్యాయని మిగిలిన 1009 ఇళ్ల 68 పునాది ముందు దశలోనూ 669 పునాది మరియు లింటెల్ దశ లోనూ 93 రూఫ్ లెవెల్ లోనూ 64 శ్లాబ్ దశలలో ఉన్నాయని ఇంకా నిర్మాణం ప్రారంబించనివి 115 ఉన్నాయని తెలీపారు. రూరల్ మరియు అర్బన్ నందు వివిద దశల లో నిర్మాణం లో ఉన్న ఇల్లు పూర్తి అవ్వడానికి అన్నీ విదాలా చర్య లు తీసుకుంటామని తెలిపారు. లబ్దిదారులకు మెటీరీయల్ మరియు సిమెంట్ అందుబాటులో ఉందని, గృహ నిర్మాణాలు చేపట్టిన వారికి అవి అందజేస్తామని నిర్మాణాలు చేపట్టిన వారికి వేగంగా బిల్లులు వారి వ్యక్తిగత ఖాతా లో జమ చేస్తామని ఆమె తెలిపారు.

## రహదారి విస్తీరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**కురుపాం జూన్ 16 మేజర్ న్యూస్:** కురుపాం మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న రహదారి విస్తరణ పనులను ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులు తో ఆమె మాట్లాడుతూ పనుల్లో డొల్ల తనం లేకుండా నాణ్యత త్రిలోదాలకు పాటించాలని కాలవాలు కూడా సక్రమంగా నిర్మించాలని కాలువల సక్రమంగా లేకపోవడం వలన ఆలయం లోకి లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లకు వర్షపు నీరు చేరుతుంది కావున ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు.

## విద్యార్థులకు బ్యాగులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 16,(మేజర్ న్యూస్):** విద్యార్థులు చక్కగా చదువు కుని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని చింతలగూడ విధి ఏయిడెడ్ ప్రాథమిక పాఠశాల మేనేజర్ బేత కృష్ణమూర్తి నాయుడు అన్నారు.సోమవారం ఆయన ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు.పాఠశాలలు ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, బూట్లు, బెల్టులు తదితర వాటిని అందజేసేలా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫామ్ కూడా అందించామని తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియో గించుకోవడంతోపాటు విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు కుమారస్వామి, వాలంటీర్లు సునీత, ప్రశాంతి, స్కూల్ కమిటీ మెంబర్లు తది తరులు పాల్గొన్నారు.

## పాలకొండ నగర పంచాయతీ స్టాండింగ్ కౌన్సిల్‌గా రెడ్డి సంతోష్ కుమార్



**పాలకొండ, జూన్ 16, మేజర్ న్యూస్:** పాలకొండ నగర పంచాయతీ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ గా రెడ్డి సంతోష్ కుమార్ ను నియమిస్తూ సోమవారం నగర పంచాయతీ కమిషనర్ రతన్ రాజు ఉత్తర్వులు అందజేశారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా రెడ్డి సంతోష్ కుమార్ మూడు సంవత్సరాల కొనసాగడం జరుగుతుందని అందుకు సంబంధించినటువంటి ధ్రువపత్రాన్ని కమిషనర్ రత్నరాజు అందించారు. ఈ సందర్భంగా రెడ్డి సంతోష్ కుమార్ మాట్లాడుతూ అందుకు సహకరించిన మున్సిపల్ చైర్పర్సన్ కు వైస్ చైర్ పర్సన్ లకు కౌన్సిలర్స్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వ్యవసాయ అధికారిగా పల్లెరిక శంకర్రావు



**గుమ్మలక్ష్మీపురం, జూన్ 16 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలానికి నూతన మండల వ్యవసాయ అధికారిగా పల్లేరుక శంకర్రావును ఉన్నతాధికారులు నియమించారు. ఈయన కొమరాడ మండలం నుంచి బదిలీపై సోమవారం వచ్చి బాధితులు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన సిహెచ్. ప్రసాదరావు కొమరాడకు బదిలీపై వెళ్లారు

## సాలూరు టీడీపీ నియోజకవర్గ పరిశీలకులుగా అక్కేన పరిశీలకులుగా మధును నియమించిన అధిష్టానం



**గరుగుబిల్లి, జూన్ 16, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా లోని ఆయా నియోజకవర్గాలకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం పరిశీల కులను నియమించింది.ఈ నేపథ్యంలో సాలూరు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి పరిశీల కులుగా రాష్ట్ర కొప్పల వెలమ సంక్షే మము మరియు అభివృద్ధి కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావును తెలుగుదేశం పార్టీ అధిష్టా నం నియమించింది. సాలూరు నియో జకవర్గంకు పరిశీలకులుగా మధును నియమిస్తూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనువాసరావులు నియామక ఉత్త ర్వులు జారీ చేశారు.ఈసందర్భంగా రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు.పార్టీలో ఆది నుంచి సేవలందిస్తున్న తనకు పార్టీ అధిష్టానం నిరంతరం గుర్తింపు ఇస్తూనే ఉందని మధు సూదనరావు తెలిపారు.ఇందులో భాగంగానే ప్రస్తుతం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిం చడంతో పాటు గడిచిన కొద్ది నెలల క్రితం రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమ ము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కట్ట బెట్టడం జరిగిం దన్నారు.సాలూరు నియోజకవర్గం పరిశీలకులుగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతల ను బాధ్యతాయుతంగా నిర్వహించ నున్నానని పేర్కొన్నారు.తనకు నిరంతరం గుర్తింపునిస్తున్న పార్టీ అధిష్టానంతో పాటు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఈసందర్భంగా మధు సూదనరావు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడీలకు తల్లికివందనం వర్తింప జేయాలని వినతి



**మెరకముడిదాం జూన్ 16 మేజర్ న్యూస్:** అర్హులైన అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు తల్లికి వందనం భృతితో పాటు అన్ని ప్రభుత్వ పథకాలను అందించాలని మండల అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు యూనియన్ సోమవారం మండల రెవెన్యూ అధికారి ఎ. సులోచనా రాణి కి వినతి పత్రం సమర్పించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలుకు,తల్లికి వందనం వర్తింప జేయాలని, అలాగే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అలాగే రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఎమ్మార్వో కు అందించిన వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడి కార్యకర్తలు, ఆయాల సంఘ అధ్యక్షులు టి. మాలతి, ఎస్. పద్మ, ఆర్. సావిత్రి లు వినతి పత్రం లో అంగన్వాడీ సమస్యలు పై ఏకరువు పెట్టారు. 12 వేల రూపాయలు లోపు గౌరవ వేతనం పుచ్చుకునే వారందరికీ తల్లికి వందనం వర్తిస్తుందని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని అందుకు అనుగుణంగానే అంగన్వాడి లకు 12 వేల రూపాయలు మించి లేదని, అయినా తల్లికి వందనం అంగన్వాడి కార్యకర్తలకు, ఆయాలకు అందుకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్ కు లోబడి అంగన్వాడి కార్యకర్తలకు 11,500 ఆయాలకు 7000 రూపాయలు మాత్రమే వస్తుందని తెలిపారు.ఇచ్చేది గౌరవ వేతనమే అయినా ఏ ఒక్క ప్రభుత్వ పథకానికి అర్హత లేకుండా పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరుకు ఒక పింఛన్ కావాలన్నా, ఒక రేషన్ కార్డు కావాలన్నా, ఇతర ఏ సంక్షేమ పథకాలు కావాలన్నా తమను ఉద్యోగులుగా పరిగణిస్తూ,పథకాలు పొందుటకు అనర్హులుగా పరిగానిస్తున్నారని అన్నారు. నిరంతరం గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించుటలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరగకపోగా, ఏ ఒక్క సంక్షేమ పథకానికి అర్హులు కాకుండా పోయామని మండల రెవెన్యూ అధికారి ఏ సులోచనా రాణికి అందించిన మెమోరాండంలో అంగన్వాడీలు తమ సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడి వర్కర్స్ మరియు ఆయాల అధ్యక్షులు టి. మాలతి, ఎస్. పద్మ, ఆర్. సావిత్రిలు ఉన్నారు.

## 25 నుంచి డి ఏ జుగా గ్రామ సభలు : ఎంపీడీవో



**గరుగుబిల్లి జూన్ 16 మేజర్ న్యూస్:** దర్తీ అభా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డి ఎ జె యు ఎ) కార్యక్రమంపై మండలంలో ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు గ్రామ సభలను నిర్వహించనున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.శివ్వాం పంచాయతీ పరిధిలోని సీమలవానివలస గ్రామం లో, అదే విధముగా చినగుడబ పంచాయతీ పరిధిలోని గడబవలస, రాయిందొరవలస గ్రామాల్లో అవసర మైన మౌలిక సదుపాయాలు నిమి త్తం సూక్ష్మ ప్రణాళికలు తయారు చేసేందుకు మండల స్థాయి అధికా రులతో గ్రామ సభలను నిర్వహిం చడం జరుగుతుందని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు.గ్రామ సభలను నిర్వహించిన సమయంలో గిరిజను లకు సంబంధించిన సమస్యలను గుర్తించిన అనంతరం పరిష్కారం చేందుకు చర్యలు చేపట్టడం జరుగు తుందని చెప్పారు. గిరిజన గ్రామాల లో మౌలిక సదుపాయాలను కల్పిం చడమే లక్ష్యంగా డిఏ జుగా గ్రామ సభలను నిర్వహించడం జరుగు తుందని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు.ఈగ్రామ సభలకు మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాల్సి ఉందన్నారు.

## వైసీపీ హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు: బడ్డుకొండ



**నెల్లిమర్ల, జూన్ 16, మేజర్ న్యూస్:** వైసిపి హయాంలో కులమతాలు, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని వైసిపి నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్లలో ఆయన జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ కూటమి నాయకులు గత ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి తీరా అధికారం చేపట్టాక వాటిని విస్మరించారని చెప్పారు. వైసిపి హయాంలో నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రులను సర్వాంగ సుందరంగా తయారు చేశారని తెలిపారు. జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వెల్లడించారు. వైసిపి హయాంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగించారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనాల్ని ఆకర్షించడానికి సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని తెలిపారు. గద్దెనెక్కిన తరువాత హామీలను విస్మరించారని విమర్శించారు. అన్యాయం జరిగితే ప్రశ్నిస్తానన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సత్యసాయి జిల్లాలో బాలికపై సామూహిక అత్యాచారం చేస్తే ఏమి ప్రశ్నించలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంలో అందక గత సంక్రాంతి పండగ వెలవెలబోయిందని గుర్తు చేశారు. తల్లికి వందనం పథకానికి సవాలక్ష నిబంధనలు పెట్టి వేలాది మంది లబ్ధిదారులకు ఎగనామం పెట్టారని దుయ్యబట్టారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. ఓటర్లు స్థానికుడుని కాదని ఎన్ఆర్ఐని గెలిపించారని చెప్పారు. ఆమె గెలిచిన 100 రోజులకే కంపెనీలు పెట్టి వేలాది మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పి మొండి చేయి చూపించారని విమర్శించారు. నియోజకవర్గంలో గతంలోని ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే లోకం మాధవి చేసినది శూన్యమన్నారు. పార్టీ కార్యకర్తలకు జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు. కార్యకర్తలకు కష్ట సుఖాలలో అండగా ఉంటానని బడ్డుకొండ భరోసా ఇచ్చారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ, నగరపంచాయతీ వైసిపి అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, ఎ ఎంసి మాజీ ఛైర్మన్ చిక్కాల అరుణ కుమారి, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్ కుమార్, చిక్కాల సుమతి, బూర సుజాత, నాయకులు మద్దిల వాసు, చిక్కాల రవి తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వాడ అగ్రహారంలో ఇంద్ర ప్రస్థానాన్ని తలపిస్తున్న మహాప్రస్థానాలు









- **కోట్లాది రూపాయల వ్యయంతో రుద్ర భూముల అభివృద్ధి**
- **కొవ్వాడ నుంచి అనుసంధానంగా కోట్లాది రూపాయలతో రహదారులు**
- **విమర్శలను పట్టించుకోకుండానే అభివృద్ధి పరుగులను పెట్టిస్తున్న 'కోట్ల'**

**పూసపాటిరేగ, జూన్ 16, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటిరేగకు కోత వేటు దూరంలో ఉన్న ఆ పంచాయతీ 15 ఏళ్ల కిందట తాగునీటి నుంచి స్మశాన వాటికల వరకు నిర్లక్ష్యానికి గురవుతూ వచ్చేది. అప్పటి నుంచే నవతరం యువ నాయకుడుగా గుర్తింపు తెచ్చుకున్న కోట్ల రఘు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆలోచన స్ఫూర్తితో తన సొంత సొమ్మును వెచ్చించి ఇంటింటి కొళాయిలను వేసి అపర భగీరధుడుగా గుర్తింపు తెచ్చుకున్న రఘు తాజాగా కోట్లాది రూపాయల తన సొంత నిధులతో ఇంద్ర ప్రస్థానాన్ని మైమరిపించే విధంగా మూడు మహాప్రస్థానాలను నిర్మించే ప్రక్రియలో ముగింపు దశకు చేరుకోగా, తన సొంత పంచాయతీ కొవ్వాడను అనుసంధానించే ఆరు గ్రామాలను కలుపుతూ తన సొంత నిధులతో రహదారులను నిర్మించి అవురా అనిపిస్తున్నారు. రుద్ర భూముల అభివృద్ధి, విశాలమైన రహదారుల నిర్మాణాలు వంటి పేరు చెబితేనే గుర్తుకు వచ్చేది మండలంలోని కొవ్వాడ అగ్రహారం పంచాయతీ. జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఉత్తమ పంచాయతీగా సర్వేజంగా అభివృద్ధి చెందే పంచాయితీగా తన సొంత ఆస్తులను సైతం అమ్ముకొని పంచాయతీకి ఎటువంటి లోటు లేకుండా సురక్షిత రక్షిత మంచినీరుతోపాటు వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలకు ఉచితంగా శుద్ధ జలాలు, ఇంటింటికి తన సొంత నిధులతో కుళాయిల ఏర్పాటు, చిన్నారులతోపాటు యువత క్రీడా సామర్థ్యం పెంపొందించే విధంగా మినీ స్టేడియం ఏర్పాటు, చివరకు తన పంచాయతీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కూడా నాలెడ్జ్ హబ్ పాఠశాల గా తీర్చిదిద్దే విధంగా తన సొంత సొమ్మును పెట్టుబడిగా పెట్టి అభివృద్ధి పరుగులను సర్పంచ్ కోట్ల రఘు పాలు పెరగని యోధునిగా నిలుస్తూ వస్తున్నారు. కోట్ల రఘు సర్పంచ్ కాకముందే యువ నాయకుడుగా ఉన్న సమయంలో పంచాయతీలో ఉన్న వారంతా ఏ వీధిని చూసిన బోర్లు గాని, బావులు గాని లేకపోవడంతో సుదూర పంట పొలాలకు వెళ్లి గుక్కెడి నీళ్ల కోసం మహిళలు వ్యయప్రయాసకులకు గురయ్యే వారు. పొలాలకు వెళ్లి నీళ్లు తెచ్చుకుందాం అన్న ఒక్కొక్కసారి విద్యుత్ సరఫరా లేక ఖాళీ బిందెలతోనే మహిళలు ఇళ్లకు వచ్చిన పరిస్థితి కోకొల్లాలు. అప్పట్లోనే పరిస్థితిని గమనించిన కోట్ల రఘు ప్రత్యేక బోరు ఏర్పాటు ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలను నిర్మించి సురక్షత జలాలను అందించడం ద్వారా అపర భగీరథుడిగా ప్రజల మదిలో నిలిచిపోయారు. ఆ తర్వాత పంచాయతీలో ఏ స్మశానానికి కూడా ఎటువంటి రహదారి సదుపాయాలు గాని, రుద్ర భూములో పార్థివదేహాలకు దహన సంస్కారాలను నిర్వహించాలంటే ఎటువంటి సదుపాయాలు గాని ఉండేవి కావు. మానవ జీవితంలో చివరి అంకమైన మనుషుల మరణాల సమయంలో కూడా చివరిసారిగా సాధనంపాలంటే రహదారులు గాని సరైన సదుపాయాలు గాని లేకపోవడం యువ నాయకుడు రఘును తీవ్ర కలచివేసే విధంగా బాధించేది. ఈ సమస్యను కూడా పరిష్కరించే విధంగా 8 అడుగుల లోతులో ఉన్న గడ్డలను సైతం పూడ్చుకుంటూ వస్తూ నలభై అడుగుల రహదారిని నిర్మించడమే కాకుండా అన్య మతాలకు చెందిన తొమ్మిది జాతులను బిసి వర్గాలకు వేరువేరుగా స్మశానాలను నిర్మిస్తూ, చిన్నారుల కోసం కూడా ప్రత్యేకంగా స్వర్గ దామం కు ముందు భాగంలో స్మశానాన్ని ఏర్పాటు చేయడం ఆకర్షణగా నిలుస్తోంది. అంతేకాకుండా ఈ స్వర్గధామం లో ప్రీతీ ఆడు ఐదు అడుగులకు సిమెంటు శాపాలని ఏర్పాటు చేయడమే కాకుండా, రక్షిత మంచినీటి బోర్డు ఏర్పాటు,వాస్తు రీత్యా నైరుతి భాగంలో సింటెక్ ట్యాంకు ఏర్పాటు, బాత్రూమ్ లతోపాటు స్నానపు గదుల నిర్మాణ అభివృద్ధి పనులు ముగింపు దశకు చేరుకుంటున్నాయి. అదేవిధంగా దేవాంగులు, విశ్వబ్రాహ్మణలకు మరో స్మశానాన్ని అభివృద్ధి చేయగా ఈ రుద్ర భూముల్లో చుట్టూ ఫెన్సింగ్ వేసే కార్యక్రమంతో పాటు వందలాది గ్రావెల్ లోడులతో ఫిల్లింగ్ చేసే ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. అదేవిధంగా హరిజనులకు మరో మహాప్రస్థానాన్ని నిర్మించేందుకు రఘు తన సొంత నిధులను పెట్టుబడి పెడుతూ అవే సదుపాయాల కల్పనకు ఉత్సాహం చూపుతున్నారు. వీటితోపాటు కోట్లాది రూపాయల వ్యయంతో రఘు తన సొంత సొమ్మును వెచ్చిస్తూ కొవ్వాడ పంచాయతీ ప్రధాన కేంద్రంగా చోడమగ్రహారం జాతీయ ప్రధాన రహదారి తో పాటు, చింతపల్లి పర్యాటక ప్రాంతాన్ని కలిపే రహదారి, తాళ్ల పేటను కలిపే మరో రహదారి, పరిశ్రమలకు వెళ్లే మరో రహదారి ఆకర్షణలుగా నిలుస్తున్నాయి. అదే విధంగా రహదారులకు ఇరువైపులా సిమెంట్ సోపాలు, సుంద్రీకరణ వనాలు, వాకింగ్ ట్రాకులు ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే 30 లక్షల రఘు సొంత వ్యయంతో మినీ స్టేడియం ప్రక్రియ ముగింపు దశకు చేరుకుంది. వీటన్నిటితో పాటు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు వారికి నాణ్యమైన డిజిటల్ విద్యను అందించేందుకు విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలతో పాటు వారికి కావలసిన పుస్తకాలు ఇతరత్రా సామాగ్రిని తానే భరిస్తానంటూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో కోట్ల రఘు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇందుకుగా నువ్వు పాఠశాలను కూడా దత్త తీసుకొని పాఠశాల విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేసే చర్యలు చేపట్టినట్లు రఘు ప్రకటించడం విద్యార్థుల తల్లిదండ్రులు ఒకింత విశ్వాసం నింపినట్లు అయ్యింది. ఇన్ని అభివృద్ధి పనులు తన సొంత నిధులతో చేసినప్పటికీ కొందరు కావాలని తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు, అభివృద్ధిని కుంటుపరిచే విధంగా దుష్ప్రచారం చేస్తున్నప్పటికీ తానేమి వాటినే పట్టించుకోవాల్సిన అవసరం లేదని రఘు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి: కలెక్టర్





**మక్కువ, జూన్ 16(మేజర్ న్యూస్) :** వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్ సమీపంలో గల ఏనుగు కొండను పర్యాటక అభివృద్ధి చేసేందుకే యోగేంద్ర కార్యక్రమ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17వ తేదీన మంగళవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం శంబర సమీపంలో ఉన్న వెంగళరాయ సాగర్ వద్ద గల ఏనుగుకొండ వద్ద మెగా యోగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం సంబంధిత అధికారులతో యోగ కార్యక్రమం నిర్వహించే ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్నామని అన్నారు. పర్యాటక ప్రాంతాలలో నిర్వహణలో భాగంగా, ఇప్పటికే తోటపల్లి, సీతంపేట ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యోగ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనెల 17వ తేదీ మంగళవారం నాడు ఉదయం వెంగళరాయ సాగర్ ప్రాజెక్ట్ సమీపంలో గల ఏనుగుకొండ దగ్గర యోగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. ఇటువంటి ప్రాంతాల్లో యోగ కార్యక్రమాన్ని నిర్వహించడం వలన పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించినట్లు అవుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రతి రోజూ యోగ కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసినట్టు తెలిపారు. దీనికోసం మాస్టర్ ట్రైనర్ ల శిక్షణ పూర్తి చేశామన్నారు . గ్రామ, మండల స్థాయిలో యోగా శిక్షకుల నమోదు చేయడం జరుగుతోందన్నారు . ప్రజలు కూడా స్వచ్ఛందంగా భాగస్వాములై జయప్రదం చేయాలని ఆయన కోరారు. గ్రామ స్థాయి నుంచి యోగ పోటీలు ప్రారంభం అయ్యాయని ఆయన చెప్పారు. ఈ ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## గడసాంలో విత్తనాలు పంపిణీ



**దత్తిరాజేరు, జూన్ 16, మేజర్ న్యూస్:** మండలంలో గడసాం గ్రామంలో సోమవారం రైతు సేవా కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు మజ్జి మహేష్, చేతులు మీదుగాతొలుత రైతులకు అందజేయడం జరిగింది. ప్రతి రైతుకు విత్తనాలు అందేలా చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, కూటమి నాయకులు, సింగారపు నారాయణరావు, ఇజ్జిరోతు అప్పలనాయుడు,చీమల సత్యం, సుంకర సత్యం, చీమల బంగార్రాజు, నేతేటి సూర్యనారాయణ, ఆల్తి ఈశ్వరరావు పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జగన్ అంటే నమ్మకం.. చంద్రబాబు అంటే మోసం పుస్తకం ఆవిష్కరణ



**బొబ్బిలి, జూన్ 16: మేజర్ న్యూస్:** చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై వైయస్ఆర్‌సీపీ ప్రచురించిన పుస్తకం బొబ్బిలి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో కలిసి పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ఆవిష్కరించారు. ఈ కూటమి పాలనను ప్రజలు వైయస్ జగన్ ఏడాది పాలనతో పోల్చి చూస్తున్నారని అన్నారు. వైయస్ జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అని ఆరోపించారు. వైయస్ఆర్‌సపీ ప్రభుత్వం ప్రజల కోసం బంగారు భవిష్యత్తు నిర్ణయించిందని చంద్రబాబు పాలన వాటిని విధ్వంసం చేయడానికే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఏడాది విధ్వంసకర పాలనకు ఈ పుస్తకం అద్దం పడుతోందన్నారు. వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రజలకు అందుబాటులో ఈ పుస్తకం ఉంచుతామని శంబంగి వెల్లడించారు. అలాగే చంద్రబాబు నేతృత్వంలో ఏడాది కిందట సరిగ్గా ఇదేరోజు ఏర్పడిన కూటమి ప్రభుత్వం తన పాలనతో ప్రజలకు చీకటి రోజులను మిగిల్చిందని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మండిపడ్డారు. బొబ్బిలి వైయస్ఆర్‌సీపీ పార్టీ కార్యాలయంలో ఏడాది పాలనతో ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై వైయస్ఆర్‌సీపీ ప్రచురించిన పుస్తకాన్ని పార్టీ ముఖ్యనేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్‌లు రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో ఒక అరాచకాన్ని సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైయస్ జగన్ పాలన అంటే నమ్మకం గుర్తుకు వస్తే, ఇప్పుడు చంద్రబాబు కూటమి పాలనలో ప్రజలకు పొడిచిన వెన్నుపోటే గుర్తుకు వస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఏడాది కాలంగా వ్యవస్థల నిర్వీర్యం నుంచి ప్రజాస్వామ్య విధ్వంసం వరకు ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి, రామభద్రపురం ఎంపిపి లు శంభంగి లక్ష్మి, చొక్కాపు లక్ష్మణ రావు, ఎమ్మెల్యే సోదరుడు వేణుగోపాల్ నాయుడు, కౌన్సిలర్ లు చోడిగంజి రమేష్ నాయుడు, పాలవలస ఉమా, గొలగాని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవం విజయవంతం చేయాలి: ఎంపీడీవో



**బాడంగి, జూన్ 16, మేజర్ న్యూస్:** ఈనెల 21వ తేదీన జరగనున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని దీనికోసం సచివాలయం అధికారులు అందరూ ఆన్లైన్ హాజరు నమోదు తప్పనిసరిగా చేయాలని, యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని పంచాయతీ కార్యదర్శులకు సోమవారం తన కార్యాలయంలో ఎంపీడీవో ఎస్ రామకృష్ణ సూచించారు. అలాగే పంచాయతీ అభివృద్ధిలో భాగంగా నడుస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతిని మరింత మెరుగుపరచాలని, గ్రామాల్లో నిర్వహించే అన్ని రికార్డులు సక్రమంగా ఉంచాలని ఆదేశించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా అపసవ్య పరిస్థితులు ఉండకూడదని హెచ్చరించారు. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రబలే వ్యాధులను నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎక్కడ నిలువు నీరు లేకుండా చూడాలని స్పష్టంగా ఆయన ఆదేశించారు. ఈ సమావేశం ద్వారా ఎంపీడీవో అధికారులకు గ్రామస్థాయిలో యోగా అవగాహన పెంపుదలతోపాటు, ఆరోగ్యం, అభివృద్ధి, శుభ్రత వంటి అంశాల్లో సహకారంతో ముందుకు వెళ్లే దిశ దశ కార్యాచరణ పై అవగాహన కల్పించారు.

## డిడిఓగా పేరు మార్పు పట్ల కృతజ్ఞతలు తెలిపిన ఎంపీడీవో సంఘం అధ్యక్షులు రామకృష్ణ



**బాడంగి, జూన్ 16, మేజర్ న్యూస్:** జీవో ఎంఎస్ నంబర్ 57 మరియు 58ల ద్వారా, ఇప్పటివరకు డివిజనల్ అభివృద్ధి అధికారులుగా ఉన్న అధికారులకు డిడిఓలుగా నామకరణం చేసి, మరిన్ని అధికారాలు మరియు బాధ్యతలు కల్పించినందుకు ప్రభుత్వానికి మూడు డివిజన్లు డివిజనల్ అభివృద్ధి అధికారులతో పాటు జిల్లా మండల పరిషత్తు అభివృద్ధి అధికారుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఉమ్మడి విజయనగరం ఎంపీడీవో సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం బాడంగి ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సదుపాయాన్ని కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రికి, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీకి, అలాగే పంచాయతీరాజ్ కమిషనర్‌కి సంఘం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు ఆయన తెలిపారు. విజయనగరం జిల్లాలోని మూడు డివిజన్ల డివిజనల్ అభివృద్ధి అధికారులు మరియు జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఉమ్మడి విజయనగరం ఎంపీడీవో సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ, "ఇది ఒక చారిత్రక నిర్ణయం. ఇది అభివృద్ధి అధికారుల సేవలకు గుర్తింపు లభించినట్లు, వారి బాధ్యతలకు గౌరవం పెరిగినట్లు చూపుతోంది," అని ఆయన పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం హామీల వైఫల్యం తెలిపే వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరణ



**కొత్తవలస, జూన్ 16 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఒకటి కూడా నెరవేర్చలేద ని ప్రభుత్వం హామీల వైఫల్యం చెందిందని శృంగవరపుకోట మాజీ శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు అన్నారు ఈ మేరకు ఆయన కొత్తవలస లోను తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఓటమి ప్రభుత్వం యాడాది పాలనా వైఫల్యం పై వెన్నుపోటు పుస్తకాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు ఇస్తామని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించారు అన్నారు వైసీపీ ప్రభుత్వం హయాంలో నాడు నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఆసుపత్రులను కూడా సర్వాంగ సుందరంగా తయారు చేశారని తెలిపారు. జిల్లాకో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి ఆధునిక పరికరాలు ఏర్పాటు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని వెల్లడించారు. వైసిపి హయాంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగించారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనాల్ని ఆకర్షించడానికి సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని తెలిపారు..ఏడాది గడిచిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆడపిల్ల నిధి ప్రతి ఆడపిల్లకు 1500 రూపాయలను వారి పేరున వారి ఖాతాలో జం చేస్తామని. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇలా ఒకటి కాదు రెండు కాదు సూపర్ సిక్స్ లో హామీ లు నేటికీ హామీలను నెరవేర్చలేదని అన్నారు. అదే వైయస్సార్ ప్రభుత్వం అయితే క్యాలెండర్ విడుదల చేసి చెప్పిన ప్రకారమే ఇచ్చిన హామీలను ఏడాదిలోపే నెరవేర్చరని అన్నారు. కూటమి ప్రభుత్వంపై ఎవరైనా ఎదురు తిరిగినట్లయితే వారిపై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నా రన్నారు. వైయస్సార్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, జామి మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవి మాజీ ఎంపీపీ గొరపల్లి శివ, %ఎజూజూ% లు నీలం శెట్టి గోపమ్మ గేదెల శ్రీనివాసరావు , దొగ్గ సత్యవంతుడు , బొంతల వెంకటరావు , పళ్ళ భీష్మ , %ఎజ్ఞ్%  వెలగల రమణ , మరియు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నార

## ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన అంగన్వాడీ సిబ్బంది

### తల్లికి వందనం వర్తింప జేయాలని వినతి



**లక్కవరపు కోట జూన్ 16 మేజర్ న్యూస్:** అర్హులైన అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలకు తల్లికి వందనం భృతితో పాటు అన్ని ప్రభుత్వ పథకాలను అందించాలని మండల అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు సి ఐ టి యూ యూనియన్ నాయకులు గాడి అప్పారావు తరిని వెంకటరమణ ల ఆధ్వర్యంలో సోమవారం మండల రెవెన్యూ అధికారి కోరాడ శ్రీనివాస్ కి వినతి పత్రం సమర్పించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలుకు,తల్లికి వందనం వర్తింప జేయాలని, అలాగే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అలాగే రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఎమ్మార్వో కు అందించిన వినతి పత్రం లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడీ నాయకులు గాడి అప్పారావు అంగన్వాడీ సమస్యలు పై ఏకరువు పెట్టారు. 12 వేల రూపాయలు లోపు గౌరవ వేతనం పుచ్చుకునే వారందరికీ తల్లికి వందనం వర్తిస్తుందని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని అందుకు అనుగుణంగానే అంగన్వాడి లకు 12 వేల రూపాయలు మించి లేదని, అయినా తల్లికి వందనం అంగన్వాడి కార్యకర్తలకు, ఆయాలకు అందుకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్ కు లోబడి అంగన్వాడి కార్యకర్తలకు 11,500 ఆయాలకు 7000 రూపాయలు మాత్రమే వస్తుందని తెలిపారు. ఇచ్చేది గౌరవ వేతనమే అయినా ఏ ఒక్క ప్రభుత్వ పథకానికి అర్హత లేకుండా పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరుకు ఒక పింఛన్ కావాలన్నా, ఒక రేషన్ కార్డు కావాలన్నా, ఇతర ఏ సంక్షేమ పథకాలు కావాలన్నా తమను ఉద్యోగులుగా పరిగణిస్తూ,పథకాలు పొందుటకు అనర్హులుగా పరిగానిస్తున్నారని అన్నారు. నిరంతరం గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించుటలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న అంగన్వాడీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెరగకపోగా, ఏ ఒక్క సంక్షేమ పథకానికి అర్హులు కాకుండా పోయామని మండల రెవెన్యూ అధికారి ఏ సులోచనా రాణికి అందించిన మేమోరాండంలో అంగన్వాడీలు తమ సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడి వర్కర్స్ మరియు ఆయాలు ఎన్ జయలక్ష్మి గేదెల శేషు కుమారి వి రామలక్ష్మి మంగ పైడితల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

## పుస్తకాల పంపిణీ అధికార పార్టీ వారికి చెప్పనవసరం లేదు

### కనీసం ఛైర్మన్ కూడా చెప్పని కళ్లేపల్లి రెగ ఎచ్ ఎం వైనం



**లక్కవరపుకోట, జూన్ 16, మేజర్ న్యూస్:** మండలంలోని కల్లేపల్లి-రేగ జిల్లాపరిషత్ హైస్కూల్లో పుస్తకాల పంపిణీ కార్యక్రమం అధికార పార్టీ నేతలకు గాని పాఠశాల ఛైర్మన్ గాని తెలియకుండా గప్చిప్ మని సాగిపోయింది. పాఠశాల పునఃప్రారంబంరోజున ప్రభుత్వం ప్రకటించిన సన్నబియ్యం, పాఠ్యపుస్తకాల పంపిణీ అన్ని పాఠశాలల్లో ప్రజాప్రతినిధులు,కమిటీ సభ్యుల నడుమ ప్రారంబించారు. కల్లేపల్లి-రేగ హైస్కూల్లో మాత్రం ఏ ఒక్కరినీ ఆహ్వానించలేదు. పైగా అధికార పార్టీవారికి, ఛైర్మన్ కి చెప్పనవసరం లేదని నూతనంగా వచ్చిన ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు సిబ్బందితో అన్నారని తెలిసింది. సుమారు 255 మంది విద్యార్దులున్న ఉన్న పాఠశాలలో రెండుగ్రామాల పెద్దలకు చెప్పకుండా పుస్తకాల పంపినీ చేపట్టడమేంటని టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ జక్కాన కన్నబాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. సన్నబియ్యం వచ్చాయని కనీస సమాచారం లేదని బ్యానర్ కూడా పాఠశాల వద్దలేదని మండిపడ్డారు. దీనిపై పాఠశాల చైర్మన్ బసనబోని అక్కునాయుడును వివరణకోరగా తనకు ఎటువంటి సమాచారం లేదని చెప్పారు. పాఠశాల సిబ్బంది గత కొంత కాలంగా వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెల్తానని తెలిపారు. విలువలేని పదవి అవసరం లేదని ఎమ్మెల్యేకు చెప్పి రాజీనామా చేస్తానని అక్కునాయుడు చెప్పారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు తల్లికి వందనం, సంక్షేమ పథకాలు అమలు చేయాలి




**బొబ్బిలి, జూన్ 16: మేజర్ న్యూస్:** పట్టణాల పరిశుభ్రత ప్రజారోగ్యం పర్యవరణాన్ని పరిరక్షిస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు షరతులు లేకుండా తల్లికి వందనం, తో సహా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలో నివసిస్తున్న కోటిన్నర మంది ప్రజల అవసరాలను తీరుస్తూ ప్రజా ఆరోగ్యం, పర్యావరణం ను కాపాడటంలో సుమారు 48 వేల మంది మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు విశిష్ట సేవలు అందిస్తున్నారు. ఇతరుల ఎవరు చేయలేని విధులను అనేక కష్టనష్టాలు కోర్చి వీరు నిర్వహిస్తున్నారు. కరోనా, వరదలు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాలు సందర్భంగా తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. దీనికి తోడు నిరంతరం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల సరుకులు ధరలు, కరెంటు చార్జీలు అనేక రెట్లు పెరుగుతున్నాయి. ఈ దుర్భర పరిస్థితుల్లో కనీసం తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు వర్తింపజేసి కార్మికులకు కొంతైనా కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ కమిషనర్ ఎల్. రామలక్ష్మి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికుల ఆయాలు పిల్లలు పద్మ ,ప్రసాదు, సాంబ మహిళలు సిఐటియు మండల నాయకులు ఎస్ గోపాలం పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### ఉదయం 9నుండి 12 గంటలవరకు సరఫరా నిలుపుదల



**గరుగుబిల్లి, జూన్ 16, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టనున్న నేపథ్యంలో గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తు న్నారు.ప్రస్తుతం గరుగుబిల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కు పార్వతీ పురం ప్రధాన విద్యుత్ సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా జరుగు తోంది. అయితే గాలులతోపాటు ఇతర సాంకేతిక సమస్యలు ఏర్పడిన సమయంలో పార్వతీపురం నుంచి గరుగుబిల్లి మండల కేంద్రంలో ఉన్న సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది.విద్యుత్తు సరఫరా నిలిచిపోతున్న సమయంలో విని యోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా సీతానగరం మండలం బూర్జి సబ్ స్టేషన్ నుంచి విద్యుత్తు సరఫరాకు ఇబ్బందులు లేకుండా ఉండేలా దాదాపు రెండు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయం తో ప్రత్యేకంగా లైను ఏర్పాటు పనులు ముమ్మరంగా జరుగుతు న్నాయి.ఈమేరకు బూర్జి విద్యుత్ సబ్ స్టేషన్ నుండి గరుగుబిల్లి విద్యుత్తు సబ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరా నిమిత్తం అవసరమైన పనులు చేపట్టనున్న దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు. ఉదయం 9గంటల నుండి మధ్యా హ్నం 12 గంటల వరకు గరుగుబిల్లి తోపాటు గొట్టివలస, గొల్లవానివలస, రావుపల్లి కొత్తూరు, తులసిరామినా యుడువలస, గొట్టివలస ,మరు పెంట, దలాయివలస, బురద వెంకటాపురం, పెద్దూరు, కొత్తపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు.నిర్వహణ పనులు కారణంగా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యంలో వినియోగదారులు ఈవిషయ%శీ%ను గమనించాలని మండల విద్యుత్ శాఖ అసి స్టెంట్ ఇంజనీర్ బడే శ్రీనువాసనాయుడు తెలిపారు.

## జగన్నాధపురం గ్రామంలో పూర్తి అయిన స్మశాన వాటిక



**బొబ్బిలి, జూన్ 16: మేజర్ న్యూస్:** బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామంలో స్మశానవాటిక అభివృద్ధి పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం గ్రామ సర్పంచ్ బొద్దల పద్మ సత్యనారాయణ , ఎంపీటీసీ సభ్యులు రౌతు తిరుపతిరావు మరియు గ్రామ పెద్దలు కలిసి పూర్తయిన పనులను పరిశీలించి, గ్రామ ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్మశానవాటిక ప్రాంగణంలో మట్టిని లెవలింగ్ చేయడం, ప్రహరీ గోడ నిర్మాణం, షెడ్డు నిర్మాణం, రహదారులు ఏర్పాట్లు మరియు శాశ్వతంగా ఉపయోగపడే మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అభివృద్ధి పనులు గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతో మరియు ప్రజాప్రతినిధుల కృషితో సమర్థవంతంగా పూర్తయ్యాయి. గ్రామ ప్రజలు ఈ అభివృద్ధికి హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ, సర్పంచ్ మరియు ఎంపీటీసీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిప్యూటీ తహసిల్దార్‌గా మర్రాపు రాజేంద్ర



**గరుగుబిల్లి, జూన్ 16, మేజర్ న్యూస్:** మండల డిప్యూటీ తహసి ల్దార్ గా మర్రాపు రాజేంద్ర సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రెవిన్యూ శాఖలో చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా పార్వతీపురం పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న రాజేంద్రను ఉన్నతాదికారులు మండల డిప్యూటీ తహసిల్దార్ గా నియమించారు.మండల డిప్యూటీ తహసిల్దారుగా బాధ్యతలు స్వీక రించిన రాజేంద్రకు మండల రెవెన్యూ పరిశీలకులు ప్రసాదరావుతోపాటు, గ్రామ రెవెన్యూ అధికారులు మాద లింగి ధను%శీ%జయరావు,తాతా రవి కుమార్, ఉద్ధవోలు కరుణాకర్, మండ%శీ%గి గౌరీశంకర్రావు, కె రాఘవ రావు, జి బాలబాబు, రామకృష్ణ, తదితరులు పుష్పగుచ్ఛాలు అంద జేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేటి నుంచి డి ఏ జుగా గ్రామ సభలు: ఎంపీడీవో

**గుమ్మలక్ష్మీపురం, జూన్ 16 (మేజర్ న్యూస్):** నేటి నుండి డి ఏ జుగా (దర్తీ అభా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్) కార్యక్రమంపై మండలంలో నేటి నుండి ఈనెల 30 వరకు గ్రామ సభలను నిర్వహించనున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. త్రివిక్రమ రావు తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో అవసర మైన మౌలిక సదుపాయాలు నిమిత్తం సూక్ష్మ ప్రణాళికలు తయారు చేసేందుకు మండల స్థాయి అధికారులతో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గ్రామ సభలను నిర్వహించిన సమయంలో గిరిజనులకు సంబంధించిన సమస్యలను గుర్తించిన అనంతరం పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.గిరిజన గ్రామాల లో మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా డిఏ జుగా గ్రామ సభలను నిర్వహించడం జరుగు తుందని పేర్కొన్నారు.ఈగ్రామ సభలకు మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండ, సవరకోటపాడు గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి ప్రారంభిస్తారని తెలిపారు. 18న కుక్కిడి, వత్తాడ, 19న చింతలపాడు, లక్క గూడ, 20న పి.ఆమెటి, వాడ పుట్టి, 21న చాపరాయి బిన్నిడి, దుడ్డుకలు, 23న గోరడ, బాలేశు, 24న తాటిశీల, లోవ లక్ష్మీపురం, 25న రేగిడి, కొత్తలిక్కిడి, 26న పుట్ట జమ్మూ, తాడికొండ, 27న కేదారిపురం, రేల్ల, 28న టిక్క బాయి, ఎల్విన్ పేట, 30న నోంద్రుకోన పంచాయతీ కేసరి గ్రామాలలో నిర్వహిస్తామని తెలిపారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతో మంచి భవిష్యత్తు



**మెంటాడ, జూన్ 16, మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు విద్యావంతులు కాకపోయిన ప్పటికీ నేటి విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య ను అభ్యసిస్తే వారికి చక్కటి భవిష్యత్తు ఉంటుందని గజపతినగరం సివిల్ కోర్ట్ జడ్జి విజయ్ రాజ్ కుమార్ అన్నారు. వివిధ హాస్టల్స్ సందర్శనలో భాగంగా సోమవారం ఆంధ్ర గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన హాస్టల్ లో గల పడక గదులు, బాత్రూములు, వంట గది, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. హాస్టల్ కు సంబంధించిన సమస్యలును, విద్యార్థులకు సంబంధించిన వివిధ రకాల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ చదువు కలిగి ఉంటే ప్రపంచంలో ఎక్కడకైనా వెళ్లి బ్రతకవచ్చని మన పూర్వీకులకు ఎవరి ప్రోత్సాహం లేకపోవడంతో వాళ్లు వెనకబడ్డారని ఇప్పుడు గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ చదువుకోడానికి ఎంతో ప్రోత్సహిస్తుందని తెలిపారు. మన తెలివితేటలకు చదువు తోడై ఉంటే మంచి జీవితం దొరుకుతుందని క్రమశిక్షణ లేకుండా ఎంత జ్ఞానవంతుడైన ఎంత తెలివైన వాడైనా ఉన్నత స్థాయిలో నెగ్గుకు రాలేడని చక్కగా చదువుకొని అటు తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. గిరిజన ఆశ్రమ పాఠశాలకు సంబంధించిన కొన్ని సమస్యలను హెచ్ఎం జి కృష్ణారావు న్యాయమూర్తి దృష్టికి తీసుకురాగా వాటన్నిటిని పరిష్కరించె విధంగా ఉన్నత స్థాయిలో నివేదిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కె సాయి శేఖర్, కోర్టు సిబ్బంది ఆదిలక్ష్మి, పి ఎల్ వి లు జి జయబాబు, ఆర్ నాగమణి, బి ప్రసన్నలక్ష్మి, వార్డెన్ పి అప్పారావు, ఉపాధ్యాయులు జి శివ, ఎన్ మనోరంజని, వై జోగయ్య తదితరులు పాల్గొన్నారు

## సేవలే ఉన్నతంగా నిలుపుతాయి



**బొబ్బిలి, జూన్ 16: మేజర్ న్యూస్:** సేవలే మనిషిని ఉన్నతంగా నిలుపుతాయని, కష్టం లో ఉన్నవారికి ఉన్నంతలో సాయం చేయటమే నా అభిమతమని రోటరీ మరియు కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక కళింగవైశ్య భవనంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసన్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, రోటరీ సభ్యుల ఆధ్వర్యంలో ఎన్ టి అర్ అవార్డ్ పురస్కారాన్ని పొందిన జె సి రాజు దంపతులను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అధితిగా పాల్గొన్న టి డి పి పట్టణ అధ్యక్షులు, రోటరీ క్లబ్ ఫౌండేషన్ చైర్ గె %శీ% బలి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజు మాస్టారు చేస్తున్న సేవలు కులానికి, మతానికి అతితమైనవని అందరిని సమాన దృష్టితో చూస్తూ సేవలు అందిస్తారన్నారు. కారుణ్య, రోటరీ సంస్థల ద్వారా ఆయన చేస్తున్న సేవలు ఆదర్శనీయమని వారి సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మెట్టవలస సర్పంచ్ పువ్వల మాధవ మాట్లాడుతూమెట్టవలస పాఠశాలను హై స్కూల్ చేయాలన్న మెట్టవలస ప్రజల చిరకాల కోరి క ను నెరవేర్చి అడ్డంకులను అధికమించి మెట్టవలసకు హై స్కూల్ తీసుకొచ్చిన ఘనత జె సి రాజు దే నని అన్నారు. విద్యాభివృద్ధికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. జర్నలిస్ట్ కందుల వాసు మాట్లాడుతూ కష్టం లో వున్నారు అని తెలిస్తే వెంటనే స్పందించి సాయం అందించి నేనున్నానని భరోసా కల్పించే వ్యక్తి జె సి రాజని అన్నారు. కోవిడ్ సమయంలోబొబ్బిలి పట్టణ ప్రజలకుఆయన అందించిన సేవలు చిరస్మరనియం అని ఎంతోమందికి ఆక్సీజెన్ అందించి ప్రాణాలు కాపాడారని అన్నారు. మునగాల శ్రీను మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘ నాయకునిగాఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై పోరుబాట సల్పుతూ నే సేవాకార్యక్రామలు నిర్వహించటం ఆయనకే చెల్లిందని అన్నారు. అనంతరం రోటరీ సభ్యులు, ఉపాధ్యాయులు,కారుణ్య సభ్యులు,మెట్టవలస గ్రామస్థులు, హుదా ముస్లిం వెల్ఫేర్ వారు ప్రజా సంఘాలు, పాత్రికేయులు జె సి రాజు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు శ్రీ హరి, శివ కాంత్, నాగరాజు, రామ కృష్ణ, కృష్ణ మోహన్, నారాయణ మూర్తి శంకర రావు, శ్రీధర్, రవి ప్రజా సంఘాలు, హుదా ముస్లిం వెల్ఫేర్ సంస్థ అధ్యక్షులు మహమ్మద్ రఫీ మల్టీ టేలెంటెడ్ గ్రూప్ సభ్యులు కరుణ కుమార్, అప్పల నాయుడు,ఉపాధ్యాయులు రాజు, శ్రీనివాసరావు, భాను, శర్మ, చిన్నారావు మెట్టవలస గ్రామ సర్పంచ్ మాధవా, మాజీ సర్పంచ్ తవుడు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ లో శ్రీ విశ్వ విద్యార్థిని జామి గిరిజ 425 ర్యాంక్



**మునగపాక, జూన్ 17, మేజర్‌న్యూస్:** నీట్ ఫలితాలలో ఉత్తరాంధ్రలోని అత్యధిక ర్యాంకులు మా శ్రీ విశ్వవిద్యార్థులు దక్కించుకున్నారని సంస్థల చైర్మన్ కర్రీ ధర్మరాజు తెలిపారు, చైర్మన్ ధర్మరాజు,సంస్థ డైరెక్టర్స్ పి సూర్యనారాయణ, మాట్లాడుతూ వెయ్యిలోపు 2 ఐదువేలు లోపు 8, పదివేలు 16 మందికి ర్యాంకులు వచ్చాయని , మన శ్రీ విశ్వ విద్యాసంస్థల నుంచి 131 మంది విద్యార్థులు ర్యాంకులు వచ్చాయని అన్నారు, జీ గురు చరణ్ 207, మునగపాక మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన జామి గిరిజకు 425 ర్యాంకు రావడం అభినందనీయమని అన్నారు, గిరిజ తండ్రి నాగులపల్లి సర్పంచ్ గా, సింగర్ గా విధులు నిర్వహిస్తున్నారు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ (డిన్), శ్రీధర్, బి.వి.కె ప్రసాద్, శివాజీ, పవన్,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మేడివాడ విద్యుత్ సమస్యలపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఫిర్యాదు



**రావికమతం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో మేజర్ పంచాయతీనీ గత కొంతకాలంగా పట్టిపీడిస్తున్న విద్యుత్ సమస్యలపై ఈపీడీసీఎల్ నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు మేడివాడ సూపర్ సర్పంచ్ వజ్రపు వెంకట నరసింహమూర్తి తదితరులు సోమవారం ఫిర్యాదు చేశారు. తమ గ్రామంలో ఉదయం వేళలో లో ఓల్టేజీ వలన ఫ్యాన్లు తిరగలేదని, విద్యుత్ నీటి పంపులు పనిచేయలేదని, రాత్రి వేళలో సరఫరా నిలిచిపోయి అంధకారం నెలకొంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు డిపార్ట్మెంటల్ లైన్మెన్ అశోక్ అందుబాటులో లేకపోవడం వలన అంతరాయం ఏర్పడిన తర్వాత సరఫరా పునరుద్ధరణకు ఆలస్యం అవుతుందని వివరించారు. ఈ సమస్యపై లైన్ మెన్ ను స్థానికంగా ఉండాలని కోరినప్పటికీ ఆయన నివాసం ఉండలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు .

## వృద్ధురాలు అదృశ్యం

### కశింకోట పోలీసులు దర్యాప్తు



**కశింకోట, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్లపాలెం పంచాయతీ గొల్లపేటకు చెందిన పక్కుర్తి నూకలమ్మ అదృశ్యమైనట్టు కశింకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందినట్టు ఏఎస్ఐ ఎన్ మణికుమారి తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ప్రకృతి నూకాలమ్మ ఈనెల 13న శుక్రవారం ఉదయం 6 గంటలకు ఇంటి దగ్గర ఉండగా ఆమె కుమారుడు పక్కుర్తి శ్రీను, తన భార్య పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి వద్ద పక్కూర్తి శ్రీను తల్లి నూకాలమ్మ కనిపించకపోవడంతో చుట్టుపక్కల ఇళ్లల్లో, బంధువులను వాకాబు చేయగా ఎక్కడ లేకపోవడంతో సోమవారం శ్రీను తన తల్లి నూకలమ్మ కనిపించడం లేదని కశింకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఫిర్యాదిపై కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు ఏఎస్ఐ మణి కుమారి తెలిపారు.

## మండల వ్యవసాయ శాఖ అధికారిగా రమేష్ బాబు



**రావికమతం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల వ్యవసాయ శాఖ అధికారిగా ఏ రమేష్ బాబు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఎండాడ బయో కంట్రోల్ ల్యాబ్ లో పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై ఆయన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాయితీ విత్తనాలు ఎరువులు, రైతులందరకు అందెందుకు కృషి చేస్తానన్నారు ఇంతవరకు ఇక్కడ పనిచేసిన మండల వ్యవసాయ శాఖ అధికారిణి డి రూప చోడవరం బదిలీ అయ్యారు. రెండు సంవత్సరాల పాటు తన విధి నిర్వహణలో సహకరించిన మండల రైతన్న గారికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## డి.ఎస్.పి ఆధ్వర్యంలో గ్రామంలో సేవా కార్యక్రమాలు



**నర్సీపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కృష్ణదేవిపేట లోని అల్లూరి పార్కు సమీపంలోని చుక్కపణుకు పివిటీజీ గిరిజన గ్రామంలో సోమవారం ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజనుల వసతులు, ఆరోగ్య సమస్యలు, మౌలిక సదుపాయాలలో భాగమైన త్రాగునీరు తదితర అంశాలను డి.ఎస్.పి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెూమియో డాక్టర్ హేమలత సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించి, గ్రామస్తులకు ఉచితంగా మందులు అందించారు. గ్రామస్తుల కోరిక మేరకు ప్రతి కుటుంబానికి గొడుగులు, చీరలు, పంచెలు, యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు బానిసలవ్వకుండా క్రీడా నైపుణ్యం, వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలని, యువత తమ జీవితాలను సక్రమమైన మార్గంలో నడిపించుకోవాలని ఆయన సూచించారు. గిరిజనుల కోరిక మేరకు త్వరలో త్రాగునీటి కొరకు వాటర్ ఫిల్టర్ అందజేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, కృష్ణదేవి పేట ఎస్ఐ వై తారకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం జనసేన పార్టీలో చేరికలు



**నర్సీపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల జనసేన పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, మాకిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో సోమవారం నాతవరం మండలంలోని చెర్లోపాలెం గ్రామానికి చెందిన 25 వైసీపీ కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. వీరందరికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో నడుచుకొని పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ వ్యాఖ్యలపై మండిపడ్డ జనసేన నాయకులు



**అనకాపల్లి ప్రతినిధి, జూన్ 16, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి వైసిపి నాయకులు గుడివాడ అమర్నాథ్ మాట్లాడిన మాటలపై జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాజీమంత్రి గుడివాడ చేసిన వ్యాఖ్యలును ఖండిస్తూ కూటమి నాయకులు మాట్లాడారు. ఈ సమావేశం లో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు కర్రీ బాబీ మాట్లాడుతూ గుడివాడ అమర్నాథ్ ఎదో కూటమి నేతలు అక్రమాలు చేసినట్లు, క్వారీలు అక్రమంగా తవ్వుతున్నట్లు మాట్లాడుతున్నారు ఈ రోజు వరకు కూడా కూటమి నాయకులులో ఏ ఒక్కరు పేరు మీద ఐన లేదా అక్రమంగా ఐన క్వారీ నడుపుతున్నట్లు చూపిస్తే అవి రాసి ఇచ్చేస్తాం అని అన్నారు.అక్రమంగా భూములు, గనులు పడేసుకుని సంపాదించింది మీరు కదా అని ప్రశ్నించారు, జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధికార ప్రతినిధి దూలం గోపి మాట్లాడుతూ నిన్న “వెన్నుపోటు” అనే పుస్తకాన్ని విడుదల చేసి కూటమి ప్రభుత్వం ఎదో అక్రమాలకు పాల్పడుతున్నట్లు, హామీలు అన్ని పక్కన పెట్టేసినట్లు మాట్లాడుతున్నారు అని తల్లికి వందనం ద్వారా అందిస్తున్న లబ్ధిదారులు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో కన్నా తక్కువ ఇస్తున్నట్లు చెప్తున్నారు అని పాఠశాలలో మొలిక సదుపాయల మైంటైనన్స్ కోసం మినహాంచిన 2000 రూపాయలు చంద్రబాబు , లోకేష్ జేబీలలోకి వెళ్తున్నట్లు మాట్లాడారు అని నిజానికి అస్సలు జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం లో చివరిగా 2023 జూన్ నెలలో అమ్మవోడి ద్వారా రాష్ట్రంలో 42.62 లక్షల మందికి మాత్రమే చెల్లించారు అని కానీ కూటమి ప్రభుత్వం లో 2025 జూన్ నెలలో ఇచ్చినా తల్లికి వందనం ద్వారా రాష్ట్రంలో 67.27 లక్షల మందికి తల్లికివందనం అందిస్తున్నాం అని అన్నారు అర్హులైన లబ్ధిదారుల కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి 13,000 రూపాయల చప్పున నేరుగా ఖాతాలలోకి వేస్తున్నాం అని అన్నారు జి. ఓ నెం: 27 - 2025 ద్వారా మినహాంచిన 2000 రూపాయలు పాఠశాలలో ఖర్చులు కొరకు నేరుగా జిల్లా కలెక్టర్ వద్దనే ఉంటాయి అన్న విషయం స్పష్టంగా జి. ఓ లో ఉంది అని కనీసం అది చదివి ఐన విషయా పరిజ్ఞానం తెచ్చుకోకపోవడం మీ ముర్కత్వం అని అన్నారు.వెన్నుపోటు అని మాట్లాడే మీరు బాబాయ్ గొడ్డలి పోటు అని పుస్తకం రాస్తే రచయితగా మంచి భవిష్యత్తు ఉంటుంది అన్ని అన్నారు.బాబాయ్ ని వేసేసి, తల్లిని ఇంట్లో నుండి బయటకు తోలేసి, చెల్లిని గేంటేసి వెన్నుపోటు కు కేర్ అఫ్ అడ్రెస్స్ గా జగన్ మారిపోయారు అని అన్నారు .జనసేన పార్టీ మండల నాయకులు చదరం నాగేశ్వరావు మాట్లాడుతూ ఏడాది పాలన లో దాదాపు 130 కోట్ల రూపాయలు అనకాపల్లి ప్రాంత అభివృద్ధి కోసం తీసుకువచ్చారు అని కానీ ని హయాంలో అభివృద్ధి కన్నా ఎక్కువగా స్కాంలే ఉండేవి అని అలాంటి నీకు మాట్లాడే నైతిక అర్హత లేదు అని ఏద్దేవా చేసారు, మామిడిపాలెం పూడి పరదేశీ నాయుడు మాట్లాడుతూ మీ హయాంలో చేసిన అక్రమ క్వారీ లకు ఇప్పుడు జరిమానాలు విధిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాకవరం సర్పంచ్ నూకరాజు, జనసేన నాయకులు గంగుపాం జగదీష్, బంటు రవి, భారత్ బాబు, కర్రీ సత్యనారాయణ,అప్పికొండ గణేష్,మంగా ఈశ్వర్,ఆళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**అచ్చుతాపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కోనెం పాలెం విద్యార్థులకు ఎం సురేష్ నాయుడు వారి కుమారుడు చరణ్ జన్మదిన సందర్భంగా పాఠశాలలో విద్యార్థులందరికీ రాత పుస్తకాలు, రైటింగ్ ఫ్యాడ్స్, పెన్స్, పెన్సిల్స్, ఎరేజర్స్ ,షార్ప్ నర్స్ మరియు స్కేల్స్ సుమారు 5000 రూపాయలు విలువ గల విద్యాసామగ్రి ని పిల్లలకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సిహెచ్ సరస్వతి, వైస్ చైర్మన్ జి గురయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు సహాయం చేసిన దాత సురేష్ నాయుడు గారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపా దేవి గారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహాసింగి వద్ద రెండు కార్లు ఢీ

**– నుజ్జయిన రెండు కార్లు, గాయాలతో బయట పడిన వాహన దారులు – భారీ ప్రమాదం జరిగిన పోలీసులకు పిర్యాదు చేయని వైనం**





**కొత్తూరు, జూన్ 16, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మహాసింగి గ్రామం వద్ద పాలకొండ –హడ్డుబంగి రహదారి గా వెళ్తున్న రెండు కార్లు బలంగా గుద్దుకొన్నాయి. ప్రమాదం లో ఎటువంటి ప్రాణాపాయం జరుగ లేదు. తీవ్ర గాయాలతో బయట పడ్డారు.ఇంత భారీ ప్రమాదం జరిగిన ఇరువర్గాలవారు పోలీసుల కుఎటువంటి  పిర్యాదు లు చేయక పోవడం గమనార్హం. రెండు కార్లు గుద్దుకొన్న సమయం లో బేలూన్లు తెరుచుకోవడం ప్రమాదం తప్పినట్లు తెలిసింది. బూర్జ మండలం పాలవలస నుండి ఒడిశా గుణుపూర్ వెళ్తుండగా మహాసింగి గ్రామం వచ్చే సరికి కొత్తూరు నుండి పాలకొండ వెళ్తున్న కారు ఢీకొన్నట్లు పాలవలస గ్రామస్తులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్ కు తెలియ జేయకుండా బత్తిలి రోడ్డు లో గల ఒక ప్రయివేట్ హాస్పిటల్ చికిత్స చేయించినట్లు తెలిసింది.కొత్తూరు నుండి రాజాం వెళ్తున్న ఒక ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషినర్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తున్నట్లు విమర్శలు విన్పిస్తున్నాయి. చికిత్స చేసిన ఆసుపత్రి వద్ద ఇరువర్గాల మధ్య రాజీ కుదిరినట్లు తెలిసింది.

## వెన్నుపోటు పుస్తకావిష్కరణ చేసిన తిలక్



**నందిగాం, జూన్ 16, మేజర్‌న్యూస్:** బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చి ఏడాది పాలనలో ప్రజలకు వెన్నుపోటు పొడిచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు అంటూ టెక్కలి వైసిపి ఇన్చార్జి పేరాడ తిలక్ అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ లిపేరాడ తిలక్ నియోజక వర్గ వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి నందిగాం పార్టీ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పేరాడ తిలక్ మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు చేస్తున్న అరాచకాలు, ఏడాది పాలనలో చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో నందిగాం ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, సంతబొమ్మాలి జడ్పిటిసి సభ్యులు పాల వసంత రెడ్డి,కోటబొమ్మాలి, టెక్కలి ఎంపీపీ ప్రతినిధులు రోనంకి మల్లేశ్వరరావు ఆట్ల రాహుల్ కుమార్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు మార్పు అశోక్ చక్రవర్తి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షులు సంపదరావు హేమ సుందర్ రాజు, తమిరి ఫల్గుణ రావు, పార్టీ అధికార ప్రతినిధి సత్తారు సత్యం పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ తీరుపై పుస్తకావిష్కరణ



**పలాస, జూన్ 16, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం,ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిన తీరుపై జగన్ అంటే నమ్మకం,చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని సోమవారం స్దానిక ప్రగతి భవన్లో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో పాటు వైకాపా నాయకులు పుస్తకావిష్కరణ చేశారు.అనంతరం కూటమి నేతల పాలన తీరుపై ఎండగట్టారు.ఈ కార్యక్రమంలో వైసిపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశ్వరరావు,జడ్పీ వైస్ చైర్ పర్సన్ ప్రతినిధి పాలిన శ్రావణి శ్రీనివాస్ యాదవ్, వజ్రపు కొత్తూరు ఎంపీపీ ప్రతినిధి ఉప్పర పల్లి ఉదయ్ కుమార్,వైసిపి యువజన నేత బత్తిన లక్ష్మణ్,వైసీపీ మందస మండల శాఖ అధ్యక్షులు దల్లి జానకి రెడ్డి,వైసిపి గిరిజన విభాగం నేత సవర నీలకంఠం,మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్,కౌన్సిలర్ గుజ్జు జోగారావు,వైసిపి మందస మండల యువజన అధ్యక్షులు దున్న హరికృష్ణ,పలాస మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**మృత్యు మార్గంగా హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్**



**కోటబొమ్మాళి, జూన్ 16, మేజర్‌న్యూస్:** నిత్య మృత్యు మార్గంగా హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ అవుతూ ఏడాదికి పదుల సంఖ్యలో మృత్యువాత పడుతున్నారు. అదేవిధంగా సోమవారం కూడా హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్ సమీపంలోని ప్లైఓవర్ కింద సోమవారం గుర్తుతెలియని వ్యక్తి  రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడి వయస్సు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్యలో ఉంటుందని, నీలం రంగు టీషర్ట్, ఆకు పచ్చ రంగు లుంగీ ధరించి ఉన్నాడని జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు పేర్కొన్నారు. మృతుడు వివరాలు తెలిస్తే  9492250069 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

## జాబ్ మేళాలో 362 మంది ఎంపిక



**పలాస, జూన్ 16, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలోగల శ్రీ విద్యావాహిని డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన జాబ్ మేళా కు 829 మంది నిరుద్యోగులు వివిద కంపెనీలలో ఉద్యోగాలకు హాజరుకాగా వారిలో 362 మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఎంపికయిన నిరుద్యోగులకు కళాశాల యజమాన్యం ఆధ్వర్యంలో  అపాయింట్మెంట్ లెటర్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పైల తిరుమలరావు, ప్రిన్సిపాల్ గిరిబాబు, డైరెక్టర్ పి.సంధ్యారాణి, మన్మధరావు, జూనియర్ కళాశాల ఎఓ ఖగేశ్వరరావు తో పాటు 13 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈగల్ టీం ఆధ్వర్యంలో
# మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన



**పోలాకి, జూన్ 16, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఈగల్ టీం, స్థానిక ఎస్ హెచ్ ఓ  సమన్వయంతో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, పోలాకి నందు డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ఫలితాలు మరియు వాటిని నివారించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరంగా అవగాహన కల్పించబడింది. అంతేగాక, డ్రగ్స్ సంబంధిత సమాచారం ఇచ్చేందుకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన  టోల్ ఫ్రీ నెంబర్ 1972 యొక్క ఉపయోగం, అవసరం, మరియు గోప్యతకు సంబంధించిన అంశాలపై కూడా విద్యార్థులకు వివరించడమైనది. ఈ కార్యక్రమం లో పోలాకి  ఎస్ఐ రంజిత్ కుమార్  , జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ , ఈగల్ టీం స్టాఫ్ ఉదయ్ , రాము , పోలాకి కానిస్టేబుల్ వై.ఎన్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లడ్ ఫ్లో కెనాల్ పై అక్రమ నిర్మాణాలు ఆపండి

**కలెక్టర్ కు పిర్యాదు చేసిన వైసీపీ నేత బూర్లె**



**కొత్తూరు, జూన్ 16, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 1,ఆర్ ఆర్ కాలనీ కి తూర్పు న గల వంశధార రిజర్వాయర్ ప్రధాన ఫ్లడ్ ఫ్లో కెనాల్ ప్రక్కన ఇరిగేషన్ స్థలం అక్రమ నిర్మాణాలు నిలుపుదల కు చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రం లో నిర్వహిస్తున్న పిర్యాదుల విభాగం లో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావుకు మెట్టూరు బిట్ 1కు చెందిన వైసీపీ నేత బూర్లె శ్రీనివాసరావు పిర్యాదు చేశారు. వంశధార రిజర్వాయర్ నిర్మాణం కోసం భూసేకరణ చేసిన కాల్వ గట్టు పై అక్రమ నిర్మాణాలు చేపట్టగా ప్రజా పిర్యాదుల విభాగం లో గతంలో పిర్యాదు చేయగా తహసీల్దార్, ఇరిగేషన్ ఏ ఇ వెళ్లి అక్రమంగా నిర్మాణాలు నిలుపుదల చేయించారని డి ఆర్ ఓ కు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.ఈ స్థలం భాధ్యత ఇరిగేషన్ అధికారుల దేనని అప్పట్లో తహసీల్దార్ వెల్లడించారని అన్నారు.ఈ స్థలం ప్రజా ప్రయోజనాలకోసం వినియోగించాలని, ఐతే ఆగట్టు ఆక్రమణ జరిగితే పంట పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే అక్రమ నిర్మాణాలు నిలుపు దలకు చర్యలు తీసుకోవాలని పిర్యాదు లో పేర్కొన్నారు.

## శాఖా గ్రంథాలయానికి సీలింగ్ ఫ్యాన్ వితరణ



**నందిగాం, జూన్ 16, మేజర్‌న్యూస్:** స్థానిక శాఖా గ్రంథాలయం నందిగాంలో ఇటీవల కొంత కాలంగా భవన సమస్యలు, ఫర్నిచర్ కొరత కారణంగా రోజువారి గ్రంథపాఠకులు వచ్చి చదువుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని గ్రంథ పాలకుడు కిరణ్ అన్నారు ఇటువంటి సమయంలో నందిగాం మండలం నరేంద్రపురం గ్రామంలో రిటైర్డు న్యాయవాది జీరు. కాంతారావు గారు సహృదయంతో సోమవారం నాడు నందిగాం గ్రంథాలయానికి గ్రంథాలయ అధికారి ఎస్. ఉదయ్ కిరణ్ అధ్యక్షతన క్రాంప్టన్ సీలింగ్ ఫ్యాన్ వితరణ చెయ్యడం జరిగింది. కాంతారావు గారు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృధి కొరకు సహాయ సహకారాలు ఎల్లవేళలా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో పలువురు విద్యార్దులు పాల్గొన్నారు.

## సబ్బవరం గ్రామంలో ప్రభుత్వం భూమి కబ్జాకి గురైంది



**సబ్బవరం, జూన్ 16, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో సర్వేనెంబర్ 255 లో సబ్బవరం నుండి అనకాపల్లి వెళ్లే హైవే రోడ్డు పక్కన మూడు సెంట్లు స్థలం లో తేదీ 15. న రాత్రి 11 గంటల సమయంలో గ్రావెల్ తో కప్పి ఆ స్థలాన్ని ఆక్రమించుకున్నారు.. రెవెన్యూ సిబ్బంది చూసి చూడనట్లుగా నటిస్తున్నారు. గతంలో 2017 వ సంవత్సరంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ రాజు, వీఆర్వో రుక్మిణి, తాహశిల్దారు మూడు సెంట్లు స్థలంలో కట్టిన స్లాబ్ బిల్డింగ్ జెసిబి తో కూల్చివేశారు... 2017 వ సంవత్సరంలో అప్పటి ట్రైనింగ్ కలెక్టర్ వచ్చి కర్రీ లక్ష్మి సింహాచలం కట్టిన బిల్డింగును కూల్చివేశారు.. సబ్బవరం గ్రామ ప్రజలు కొంతమంది సర్వే నంబరు 255లొ మూడు సెంట్లు భూమిని ఆక్రమించుకున్నారని ఈ విషయాన్ని కలెక్టర్, జెసి, ఆర్డీవోల దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు.

## విద్యార్థులకు బుక్స్,యూనిఫామ్ పంపిణీ



**పాయకరావుపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పాత హరిజనవాడ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం స్కూల్ యూనిఫామ్,బుక్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేములపూడి అప్పారావు,చిరుకూరి పేర్రాజు, ముంజులూరి దుర్గాప్రసాద్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 11 సంవత్సరాల బిజెపి వికసిత్ భారత్ సంకల్ప సభ



**పాయకరావుపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం రామభద్రపురం కొత్తూరు గ్రామం లో బిజెపి 11 సంవత్సరాలు సేవ సుపరిపాలన సంక్షేమంలో భాగంగా దాడి వీరవెంకట సత్యనారాయణ మరియు కలిగట్ల మూలస్వామి ఆధ్వర్యంలో 11 సంవత్సరాల బిజెపి వికసిత్ భారత్ సంకల్ప సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వికసిత్ భారత్ కన్వీనర్ బి.వి.ఎస్ వర్మ ,వికసిత్ భారత్ కో కన్వీనర్ డాక్టర్ భరత్,బిజెపి పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ శ్రీరంగం రమేష్ పాల్గొని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొనే రంగయ్య స్వామి,కువ్వల కుమార్,దాసరి జగదీష్,వెంకట రమణ,సూరిబాబు,మేడిశెట్టి దివాణం పాల్గొన్నారు.

## విశాఖలో జరగబోయే యోగాంధ్రపై సమావేశం



**మునగపాక, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఈనెల 21 శనివారం విశాఖలో జరగబోయే నేషనల్ యోగా దినోత్సవ సందర్భంగా, విశాఖ బీచ్ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు హాజరయ్యె సభకు యోగాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు గురించి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎస్ ఆదిమహేశ్వరరావు అధ్యక్షతన, ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు, మండలం నుండి వెయ్యి మంది విద్యార్థులు యోగ కార్యక్రమంలో పాల్గొన్న విధంగా, ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు, రవాణా భోజన వసతి, దగ్గరుండి పర్యవేక్షించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వి శేషుబాబు, ఎంఈఓ లు డి వేణుగోపాలరావు, బుద్ధ శివ నాయుడు, హెచ్ఎంలు శ్రీనివాసరావు, శంకర్రావు, శ్రీలక్ష్మి, నాయుడు, శ్రీను, రెవెన్యూ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొన్నారు.

## పూర్వ టెన్త్ క్లాస్ విద్యార్థులు కలయిక



**మునగపాక, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1993 94 పూర్వ విద్యార్థులు వారి ఆర్థిక సహాయంతో సుమారు లక్షల వేలు తో సైకిల్ స్టాండ్ షెడ్డు నిర్మించారు, సోమవారం సర్పంచ్ దిమ్మల అప్పారావు, స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి సూర్యచంద్రరావు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో హై స్కూల్లో 93 94 విద్యార్థుల ఆర్థిక సహాయంతో స్టేజ్ దిమ్మ, వాటిపై రేకుల షెడ్డు నిర్మించారు, పూర్వ విద్యార్థులు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు ఆడారి గంగ మహేష్, టెక్కలి గంగు నాయుడు రైతులు, ప్రజలుపాల్గొన్నారు.

## మాజీ వీఆర్వో చింతా సాంబమూర్తికి ఘన సత్కారం



**దేవరాపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** నాడు రెవెన్యూ సంఘ అసోసియేషన్ నాయకుడిగా నేడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా విశేష సేవలు అందించిన చింతా సాంబమూర్తిని విశాఖపట్నం అనకాపల్లి ఉమ్మడి జిల్లాల రెవెన్యూ అసోసియేషన్స్, రెవెన్యూ సంఘ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్లె శ్రీరామ్మూర్తితో పాటు రెండు జిల్లాల మండల అధ్యక్ష, కార్యదర్శులు ఘనంగా సత్కరించారు. తమ సేవలను గుర్తించి ఘనంగా సత్కరించిన ఉమ్మడి జిల్లాల రెవిన్యూ అసోసియేషన్ ప్రతినిధులకు, రాష్ట్ర నాయకులకు చింత సాంబమూర్తి వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## దేవరాపల్లిలో విత్తన దుకాణాలు ఆకస్మిక తనిఖీ

### - మండల వ్యవసాయాధికారి ఎల్ వై కాంతమ్మ



**దేవరాపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని దేవరాపల్లి విత్తన దుకాణాలను మండల వ్యవసాయాధికారి ఎల్. వై కాంతమ్మ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. దేవరాపల్లి లో హేమ రైతు డిపో, గ్రోమోర్ షాపును తనిఖీ చేసి విత్తనాల శాంపిల్స్ ను క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ కీ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు పంపడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తన దుకాణ యజమానులు రైతులకు తెలిసేలా షాపులు బయట ధరలు పట్టిక పెట్టాలన్నారు. విత్తనాలు విక్రయించే సమయంలో రైతులకు బిల్లు రాసి రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. రైతుల 100 గింజలు తీసుకుని మొలక శాతం కట్టుకోవాలని, అదేవిధంగా ధాన్యం ఉన్న గోనె సంచెను జాగ్రత్తగా దాచుకోవాలని రైతులకు సూచించారు. బ్యాగు మొత్తం విప్పకుండా చిన్న రంధ్రం చేసి కొన్ని ధాన్యం గింజలను తీసి మలకశాతం కట్టాలని రైతులను కోరారు. ప్రతి విత్తన దుకాణదారుడు నాణ్యమైన విత్తనాలను, మందులను విక్రయించాలని ఆదేశించారు. ఆమె వెంట వ్యవసాయ విస్తరణాధికారి ఎస్. కిరణ్ కుమార్ ఉన్నారు.

## తల్లికి వందనం పడలేదు..

## విద్యార్థుల తల్లి కన్నీటి వేదన

### ప్రభుత్వ పథకాలు పేరు మాత్రమేనా?

**అచ్యుతాపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** "పిల్లల చదువుకోసం మేము చేస్తోన్న త్యాగాలను ప్రభుత్వం గుర్తించదుం వేరే వారికి మద్దతు వస్తుంది, మాకు మాత్రం వేదిక లేదు" అంటూ అచ్యుతాపురం మండలం ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న గృహిణి త్రివేణి కన్నీటి పర్యంతమయ్యారు. పేదవారి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన "తల్లికి వందనం" పథకం ఆమె వరకు ఎందుకు రాలేదో తెలియదని వేదన వ్యక్తం చేశారు. త్రివేణి భర్త సురేష్ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.



ఇద్దరు పిల్లలు యశశ్విని (9వ తరగతి), రహిత్య (6వ తరగతి) ు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుతున్నారు. విద్యుత్ వినియోగం తక్కువే - అయినా పథకం వర్తించదు! త్రివేణి ఇంట్లో నెలవారీ విద్యుత్ వినియోగం అత్యధికంగా 90 యూనిట్లలోపే ఉంది. చివరి ఏడాది విద్యుత్ శాఖ స్టేట్మెంట్ ప్రకారం, ఒక్క నెలలో కూడా 100 యూనిట్లను దాటి వినియోగం జరగలేదు. అయినప్పటికీ "తల్లికి వందనం" వంటి పథకం మద్దతు ఆమె కుటుంబానికి అందకపోవడం ఆశ్చర్యంగా ఉంది. "అర్హత ఉన్నా పట్టించుకోరా?" "ఇతరులకు సాయం వస్తుంటే మాకెందుకు కాదు? ప్రభుత్వ పథకాలూ మా ఇంటి తలుపు తట్టకపోతే, ఎవరి వద్దకు వెళ్లాలి?" అంటూ త్రివేణి వేదన వ్యక్తం చేస్తోంది. తాము అర్హులమని చెప్పడానికి విద్యుత్ వినియోగ రికార్డులు, పిల్లల చదువు వివరాలు అన్నీ ఉన్నాయని తెలిపారు. అర్హులందరికీ పథకాలు అమలవ్వాలన్న ప్రజల డిమాండ్ ఇలాంటి పేద కుటుంబాలకు ప్రభుత్వం మద్దతుగా నిలవాలని, "తల్లికి వందనం" వంటి పథకాలు పేరుకు పరిమితం కాకుండా ప్రత్యక్ష ప్రయోజనం ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు స్పందించి, వెంటనే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## పద్నాలుగున్నర లక్షల మంది పిల్లలు ఏమయ్యారు ?

## తల్లికివందనం ఒక సంక్షోభ పథకం

## మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు ధ్వజం



**పలాస, జూన్ 16, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పద్నాలుగున్నర లక్షల మంది పిల్లలు బడిబయట ఉన్నారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెబుతున్నారని,వారు ఎమయ్యారనే దానిపై మంత్రి సమాదానం చెప్పాలని,అసలు నిజంగా తల్లికివందనం అనేది సంక్షేమ పథకం కాదని,రాష్ట్రంలో గల తల్లుల కు అదొక సంక్షోభ పథకం అని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మండిపడ్డారు.స్ధానిక ప్రగతిభవన్ లో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జగన్ ప్రభుత్వ సమయంలో 89 లక్షలు మంది పిల్లలు ఉండగా 25-26 సంవత్సరానికి 65 లక్షల మందికి పడిపోయిందని మిగిలిన 14 లక్షల మంది పిల్లలు మైనర్లు పనులకు ఎందుకువెళు తున్నారని,ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు తనమన్నారు. 2018-19 సంవత్సరం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 75 లక్షల మంది పిల్లలు ఉండగా ఆ సంఖ్య పెరగాల్సింది పోయి తగ్గిపోవడం ఏమిటని ప్రశ్నించారు. 2024-25లో అమ్మఒడి ఇచ్చి ఉంటే ఈ సమస్య రాకపోయేదని,మీ ప్రభుత్వం వచ్చాక ఏడాది అమ్మఒడి ఇవ్వకపోవడంతో తల్లిదండ్రులకు స్థోమత లేక వారి పిల్లలను వనులకు పంపుతున్నారని అన్నారు.42 లక్షల మంది తల్లులకు ఈ పథకం వర్తింపజేశామని చెబుతున్నారని, జగన్ హయాంలో కూడా 42 లక్షల మంది తల్లులకు ఈ పథకం వర్తించగా నేటి పరిస్థితి చూస్తుంటే ఒక పిల్లాడు కు చదువుకు పంపి, మరో పిల్లడకు పనులకు పంపుతున్నట్లు మంత్రి లోకేష్ మాటలు బట్టి అర్ధమవుతుందని అన్నారు. జగన్ హయాంలో విద్య కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి కేరళ స్థాయికి దగ్గరలో విద్యను తీసుకువెళితే, కూటమి ప్రభుత్వంలో విద్యాదీవన, వసతి దీవన వంటి పథకాలు నిలిపివేసి తల్లిదండ్రులకు పిల్లలకు చదివించే ఆర్ధిక బరోసా కల్పించలేక పోతున్నారని అన్నారు.పద్నాలుగున్నర లక్షల మంది పిల్లలు బడిబయట ఎక్కడ ఉన్నారో గుర్తించి వారికి బడిలో చేర్పించి, వారికి తల్లికివందనం పథకం అందించేలా మంత్రి లోకేష్ బాధ్యత తీసుకోవాలన్నారు. అభివద్ధి, అవినీతిపై చర్చకు సిద్ధమా..పలాస నియోజకవర్గంలో గత 40 ఏళ్లలో గౌతు కుటుంబం,ఐదేళ్లలో నేను చేసిన అభివద్ధి చర్చకు సిద్ధమేనా.. సిద్ధమైతే తేది, సమయం చెబితే నేను రావడానికి సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు సవాల్ విసిరారు.మీ కుటుంబ సంపాదన అందరికి తెలిసిందేనని,వేల కోట్ల ఆస్తులు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ అల్లుడు ట్యాక్స్ అని పేరు పెట్టారన్నారు.పలాస నియోజకవర్గం లో క్వార్టర్ మద్యం బాటిల్ పై పది రూపాయలు పెంచి అవినీతికి పాల్పడిన మీరా నన్ను విమర్శించేది అని ప్రశ్నించారు.తాను కష్టపడి చదువుకొని మెడల్స్ తీసుకొని డాక్టర్ వృత్తి చేపట్టి సంపాదించుకున్నానని,తన అన్నయ్య ఆస్తులు అమ్మి పలాసలో భవనం కొనుగోలు చేసుకున్నాడన్నారు.వైద్యులు ఎవరూ ఆస్తులు సంపాదించు కోవడం లేదా అని ప్రశ్నించారు.మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజి హయాంలో అభివద్ధి జరిగి ఉంటే నక్సలిజం ఎందుకు పుట్టుకొస్తుందని,మళ్లి నక్సలిజం ప్రాంతంగా మార్చాలని చూస్తున్నారా అని ధ్వజమెత్తారు.పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మతిభ్రమించే విదంగా మాట్లాడుతున్నారని అన్నారు.ఆమెకు గారు అనే పిలిచే అర్హత కోల్పోయారని,ఆమె మాటలు చూస్తుంటే లచ్చన్న మనవరాలా,శివాజి కుమార్తె అని అనిపిస్తుందన్నారు. శివాజి గారు మీ కుమార్తెకు ముందు మాట్లాడే భాష నేర్పించాలని హితవు చెప్పారు.ఇంత పనికిమాలిన,సంస్కారహీనమైన ఎమ్మెల్యే రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ఎక్కడా ఉండరన్నారు.అసలు వారి కుటుంబ నేపద్యానికి ఆమె భాషకు ఎక్కడా సంభందం కనిపించడం లేదన్నారు.ముందు మాట్లాడే భాష నేర్చుకోవాలని హితవుపలికారు.

## రామాలయ ప్రాంగణం యోగ కార్యక్రమం



**కొత్తూరు, జూన్ 16, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల కేంద్రంలో గల రామాలయం ప్రాంగణం లో దేశం నేతలు ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం చేపట్టారు. యోగ దినోత్సవం సందర్భంగా ముందుగా వంద మంది యువ కులు తో గేదెల మన్మధరావు సమక్షంలో యోగ నిర్వహించారు. మండల పరిషత్ నేత తులసీ వర ప్రసాదరావు సోదరుడు ఇందిరారామ్, మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. యోగ వల్ల ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు.

## చిరస్మరణీయులు డా. పులఖండం శ్రీనివాసరావు



**శ్రీకాకుళం రూరల్, జూన్ 16, మేజర్‌న్యూస్:** 'విద్యార్థులను ఎంతగానో ప్రేమించి, వారి నిరంతర అభివృద్ధి కి కృషిచేసిన గొప్ప ప్రిన్సిపాల్, వక్త, సాహితీ కృషివలురు డా. పులఖండం శ్రీనివాసరావు 'అని కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.వి. సత్యన్నారాయణ అన్నారు. శ్రీనివాసరావు సంస్మరణ సభ లో ఆయన మాట్లాడేరు. ఈ కార్యక్రమం ను ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి సమర్పించారు.మౌనం పాటించారు విద్యార్థులు అయన తో ఉన్న జ్ఞ్యాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో ఫణి, డా. మార్థండా కృష్ణ, రాజకుమార్, కెప్టెన్ వంగ మహేష్, శ్రీరామ్, సీతారాంనాయుడు, ఉమామహేశ్వరీ, తనూజా తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత హామీలతో అధికారం

### జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**చీపురుపల్లి జూన్ 16 మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు కూటమి నాయకులు మోసపూరిత హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారాన్ని చేపట్టిన ప్రభుత్వ పాలన పనితీరుని ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా పక్షాన వైసీపీ పోరాటం చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ పి ఏ సి సభ్యుడు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో హామీలను ప్రకటించిన కూటమి పాలకులు ప్రస్తుతం కంటి తుడుపు చర్యలతో పథకాలు ఇస్తున్నారని ఆరోపించారు. రెండు వేలు కోత విధిస్తూ ఈ ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఎద్దేవా చేశారు. తల్లికి వందనం పేరుతో కొందరికి మాత్రమే నిధులను మంజూరు చేసి మిగిలిన వారిని నిబంధన పేరుతో తొలగించడం విడ్డూరంగా ఉందన్నారు. పంచాయతీల నుండి జిల్లా పరిషత్ వరకు ప్రభుత్వం నుండి మంజూరు కావలసిన నిధులు ఏ ఒక్కటి మంజూరు చెయ్యకపోతే పంచాయతీలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు లేఖ ద్వారా తెలియజేసినట్టు ఆయన వివరించారు.జిల్లాలో ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే గాని ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ఒంటరి మహిళలకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి హామీను మరిచారన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్కరికైనా కొత్త పెన్షన్ మంజూరు చేసిందా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. భోగాపురం విమానాశ్రయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కల్పించవలసిన మౌలిక వసతులను విమానాశ్రయం ప్రారంభం నాటికి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కె వి సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంతం, మీసాల వరహాల నాయుడు, మీసాల విశ్వేశ్వరరావు, తాడ్డి వేణు తదితరులు పాల్గొన్నారు.

## కూర్మ గ్రామాన్ని సందర్శించిన జనసేన నేతలు



**నరసన్నపేట, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న హీరమండలం మండలంలోని కూర్మ గ్రామంలోని రాధాకృష్ణ ప్రార్ధనా మందిరం అగ్నికి ఆహుతి కావడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సూడా చైర్మన్ కొరికాన రవికుమార్, నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ , టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ కణితి కిరణ్ కుమార్ , పాతపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ గెదల చైతన్య గ్రామాన్ని సందర్శించారు. సంఘటనకు గల కారణాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కుట్రపూరితమైన కోణం ఉందని పూజారులు నిర్వాహకులు అనుమానం వ్యక్తం చేయడంతో దర్యాప్తు వేగవంతం చేసేందుకు తను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తానని చెప్పారు, కూర్మ గ్రామం పునర్నిర్మాణానికి జనసేన పార్టీ, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అని హామీ ఇచ్చారు.

## గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 15 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించ బడుచున్న ధాత్రి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్స్ అభియాన్ పీఎం జన్ధన్ గ్రామసభ లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండ లంలోని పలు పంచాయతీల కు చెందిన వివిధ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు .ఇందులో భాగంగా చిన్నగెడ్డ, లోతుగెడ్డ అన్నవరం పంచాయతీ సోమవారం గ్రామం, కొత్తపాలెం పంచాయతీ తీగల మెట్ట గ్రామాలలో ఐ. ఈ. సి., శిబిరము నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా ప్రతి గ్రామ సభలో ఆధార్, రేషన్, మెడికల్ క్యాంపులు నిర్వ హించడం జరిగింద న్నారు. ఈ గ్రామ సభలలో కుల ధ్రువీకరణ పత్రాలు, జన్ దన్ బ్యాంక్



ఖాతాలు, పీఎం కిసాన్ వంటి వాటిపై కౌంటర్లు ఏర్పా టు చేసి లబ్ధిదారులకు ఆయా సేవలు అందించడం జరిగిందన్నారు. మంగళ వారం అన్నవరం, బెన్న వరం, బయలు కించంగి, కొలపరి గ్రామాలలో ఈ గ్రామ సభలు నిర్వహించబడునని వీటిని ఆయా గ్రామాల ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మాలలో చింతపల్లి సర్పంచ్ పుష్పలత, ఐ సి డి ఎస్ ఏ సి డి పి ఓ రామలక్ష్మి, కూటమి నాయకులు సాగిన బాలకృష్ణ, కిముడు కృష్ణమూర్తి, పంచా యతీ కార్యదర్శి లక్ష్మి కుమార్, సచివాలయం 2 వెల్ఫేర్ అసిస్టెంట్ లిల్లీ, సిడిఎస్ సూపర్వైజర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు ఆశా కార్యకర్తలతో పాటు అధిక సంఖ్యలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ రొంగలి నారాయణమూర్తి మృతి



**దేవరాపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** రాజకీయ కురువృద్ధుడు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెదనందిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ రొంగలి నారాయణమూర్తి సోమవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మరణ వార్త విన్న మండల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సర్పంచ్ గా, ఎంపీటీసీగా గ్రామానికి అనే సేవలందించిన నారాయణమూర్తి మరణం తీవ్ర లోటని ఆ గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. మంగళవారం ఉదయం 8 గంటలకు పెదనందిపల్లిలో అంత్యక్రియలు జరుగుతాయని నారాయణమూర్తి కుటుంబ సభ్యులు తెలిపారు.

## "తాగునీరు ఇవ్వండి మడుతూరులో ఎస్సీ కాలనీలో మహిళల ఆవేదన



**అచ్చుతాపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఒక రోజులో సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన అధికారులు – సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళల ఆందోళన అనకాపల్లి జిల్లా మడుతూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. పలు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కాలనీలోని మహిళలు సోమవారం గ్రామ సచివాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ప్రతి రోజు దూర ప్రాంతాలకు వెళ్లి బిందెలతో నీరు తేవాల్సిన పరిస్థితి కారణంగా మహిళలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. "తాగునీరు ఇవ్వండి" అంటూ వారు బలంగా నినాదాలు చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న గ్రామ సచివాలయ సెక్రటరీ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ మోటూరు సంజీవి సంఘటన స్థలానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. సమస్యను పరిశీలించిన అధికారులు తాగునీటి సరఫరాను ఒక రోజులో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తరువాత మండల అభివృద్ధి అధికారి గ్రామానికి వచ్చి పరిస్థితిని సమీక్షించి సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. అధికారుల హామీతో మహిళలు ఆందోళనను విరమించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో ప్రజల తాగునీటి అవసరాలు మౌలిక హక్కులలో ఒకటి అని, సరైన వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని సీఐటీయూ ప్రతినిధులు పేర్కొన్నారు. ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆందోళనలో పాల్గొన్నవారు: కత నాగేశ్వరి, కత శ్రీలత, చెవిటి ఉమామహేశ్వరి, చవ్వేటి ఆదిలక్ష్మి, సిహెచ్. అమ్మాజీ, కుప్పల వరలక్ష్మి, దేవి, దుర్గ, కోడి పోతురాజు, టాటా నాగేశ్వరి, కత సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత



**రావికమతం, జూన్ 16, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ గ్రామాలలో మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని మండల ఎఈ శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. కొత్తకోట సబ్ స్టేషన్ పరిధి వమ్మవరం, కన్నంపేట, రావికమతం సబ్ స్టేషన్ పరిధి దాసరయ్యపాలెం మట్టవానిపాలెం పిల్లవానిపాలెం గుడివాడ గ్రామాలలో ఉన్న విద్యుత్ లైన్ తీగలపై వాడిపోయిన చెట్టు కొమ్మలను తొలగించేందుకు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నామని ఆయన తెలిపారు. ఏ సౌకర్యానికి సహకరించాలన్నారు.

## విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**అచ్చుతాపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ విశాఖపట్నం విమా నాశ్రయంలో ఈనెల 21 వ తేదీన జరగబోయే అంతర్జాతీయ యోగా డే సందర్భంగా విశాఖ వేదికగా నిర్వహిస్తున్న యోగ డే ఏర్పాట్లు పరిశీలించడానికి విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికిన ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు.... ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడకి స్వాగతం పలికిన ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తేదీన విశాఖపట్నం విమానాశ్రయంలో ఈనెల 21 వ తేదీన జరగబోయే లిఅంతర్జాతీయ యోగా డే సందర్భంగా విశాఖ వేదికగా నిర్వహిస్తున్న యోగ డే ఏర్పాట్లు పరిశీలించడానికి విచ్చేయుచున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి విశాఖ విమానాశ్రయంలో స్వాగతం పలికిన ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.

## చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఈ నెల 21న విశాఖపట్నం వేదికగా జరగబోయే యోగాంధ్ర – 2025 సన్నాహ కార్యక్రమాలకు పర్యవేక్షించడానికి విశాఖపట్నం విచ్చేసిన గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, విశాఖపట్నం ఎయిర్ పోర్ట్ లో జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం గారు ఎమ్మెల్యే వంశీకృష్ణ గారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం సీఎం గారి వెంట పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు....

## ఫుడ్ పాయిజనింగ్ బాధితులను పరామర్శించిన స్పీకర్ సతీమణి పద్మావతి



**నర్సీపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** పాడేరు ఫుడ్ పాయిజనింగ్ బాధితులకు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. శనివారం రాత్రి పాడేరు మోదమాంబ ఆలయ దర్శనానికి వెళ్లిన అనకాపల్లి, కాకినాడ జిల్లాలకు చెందిన సుమారు 15 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారు. కాకినాడ జిల్లా వాసులు తీసుకువచ్చిన పులిహోర తినడంతో అస్వస్థతకు లోనైన ఈ గిరిజనులు ఆదివారం పాడేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స పొందినప్పటికీ, వైద్యం పూర్తికాకముందే స్వస్థలాలకు తిరిగి వెళ్లారు. ఈ ఘటనలో నాతవరం మండలం అసనగిరికి చెందిన 13 మంది బాధితులకు వైద్యాధికారుల చొరవతో సోమవారం నాడు నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి సతీమణి, నర్సీపట్నం కౌన్సిలర్, చింతకాయల పద్మావతి ౹ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, అవసరమైన అన్ని వైద్యం సేవలు తక్షణమే అందించాల్సిందిగా వైద్య సిబ్బందికి సూచనలు చేశారు. బాధితుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖ కేజీహెచ్ కు తరలించినట్లు తెలిపారు. మిగిలిన 12 మంది ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జ్యోతి పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.

## రైతులకు న్యాయం చేస్తేనే మై ఫెయిర్ హొటల్‌కి భూమి కేటాయింపుకు అనుమతిస్తాం



**భీమునిపట్నం, జూన్ 16, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం, అన్నవరం పంచాయతీ 101/1 లో ప్రభుత్వం మై ఫెయిర్ స్టార్ హొటల్ కు భూమి కేటాయింపు అడ్డుకుంటామని ఫైలపేట రైతులు హెచ్చరించారు. 30 సంవత్సరాలుగా 101/1 లో 14 ఎకరాలు స్థలంలో జీవనం సాగిస్తున్న రైతులకు న్యాయం చేయకుండా రెవిన్యూ అధికారులు భూమిని మై ఫెయిర్ అప్పగించేందుకు సర్వే చేస్తుంటే రైతులు అడ్డగించారు. 2006లో అప్పటి టి. డి. పి. ప్రభుత్వం సి. ఎన్. డి. పి. పథకంగా డ్వాక్రా మహిళలకు 14 ఎకరాలు 28 మహిళలకు ఒక్కొక్కరికి 50 సెంట్లు స్థలం సాగు చేసుకుని జీవించుటకు ప్రభుత్వం కేటాయించింది. దీనిలో మొక్కలు వేసుకుని రైతులు సాగిస్తున్నారు. అదే భూమిని ప్రభుత్వం మై ఫెయిర్ హొటల్ కు కేటాయించారు. భూమిలో జీవిస్తున్న రైతులకు నిబంధనలు ప్రకారం ఎకరానికి 20 సెంట్లు స్థలం అక్కడే కేటాయించి భూమిని స్వాదీన%శీ% చేసుకోవాలని రైతు పైలా రాములమ్మ చెప్పారు. రైతులకు న్యాయం చేయకుండా అధికారులు భూమిని స్వాధీనం చేసుకుంటే అడ్డుకుంటామని రైతు దువ్వు బంగారు తల్లి చెప్పారు. అధికారులు మూడు సెంట్లు భూమి ఇస్తామని చూస్తున్నారని, కేటాయించకుండా భూమిలో ఆర్టీవో, తాహశీల్దార్ సర్వే చేస్తున్నారని దానిని అడ్డుకుంటామని చెప్పారు. ముందు రైతులకు ఇవ్వవలసింది 20 సెంట్లు కేటాయించి సర్వే చేసుకోవాలని పైలా శ్రీనివాసరావు చెప్పారు. 101లో 200 ఎకరాలులో 100 ఎకరాలు ల్యాండ్ ఫ్లూలింగ్ చేసి ఎకరానికి 20 సెంట్లు కేటాయించిన పద్ధతిలో అదే సర్వే నెంబరు లో 28మంది రైతులకు న్యాయం చేయవలసిన అవసరం ఉందని శ్రీనివాస రావు చెప్పారు. సోమవారం రైతులు అధికారులు రాకుండా భూమిలో కాపు కాసారు. మాకు న్యాయం చేయాలని నినాదాలతో ఆందోళన చేశారు. శుక్రవారం రెవిన్యూ అధికారులు ప్రోక్ లైనర్, సిబ్బందితో భూమి స్వాధీనంకు వచ్చి, రైతులు తిరుగుబాటుతో వెనక్కి వెళ్లారు. సోమవారం అధికారులు వస్తారని మహిళ రైతులు భూమిలో కూర్చున్నారు. చేయకపోతే దేనికైనా సిద్ధమని రైతులు చెప్పారు.

### వైద్య ఖర్చులు భారమైన ప్రతి పేదవాడికి

## సీఎం సహాయ నిధి భరోసా: ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జూన్ 16, మేజర్ న్యూస్:** పేద ప్రజలకు మరింత చేరువుగా నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి పేర్కొన్నారు. సోమవారం ఉదయం లక్కవరపుకోటలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు లబ్ధిదారులకు సీయం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు... మొత్తం 32 చెక్కులు కలిపి 24,19,027 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన ప్రతి పేదవాడికి సీఎం సహాయ నిధి ఎంతగానో భరోసా ఇస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహృదయంతో పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వర్తించని అనేకమంది పేదలకు సీఎం సహాయ నిధి ద్వారా సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం తరపున పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదికి సీఎం చంద్రబాబుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఈ సందర్బంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్, ఏఎంసి చైర్మన్ మల్లు నాయుడు,మాజీ జెడ్పిటిసి కోళ్ల శ్రీను ప్రధాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు,క్లస్టర్ ఇంచార్జ్ రత్నాజీ,వేపాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, తెలుగు యువత లెంక శ్రీను, మాజీ సర్పంచ్ కోరుపోలు అప్పారావు, పిల్లా అప్పలరాజు, నాగ భూషన్,కొట్టాన అప్పలనాయుడు,ఒరిస్సా నాయుడు మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఉల్లిభద్ర పాఠశాలలో

## పాఠ్యపుస్తకాలు పంపిణీ

### ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు



**గరుగుబిల్లి, జూన్ 16,మేజర్ న్యూస్:** విద్యార్థులు చక్కగా చదువు కుని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని మండల పరిధిలోని ఉల్లి భద్ర గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన పాఠ్య పుస్తకాలను సోమవారం పాఠశాల కమిటీ చైర్మన్ పంపిణీ చేశారు.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలను కల్పించడం జరుగు తుందన్నారు.పాఠశాల ప్రధానో పాధ్యాయులు సిహెచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫామ్ లు,బ్యాగులు, తది తర వాటిని అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించు కోవడంతోపాటు విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు.ఈకార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏగేటి శంకర్రావు, మన్మధరావు, వెంకటనాయుడు, శాంతికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై పుస్తకం ఆవిష్కరణ



**అక్కయ్యపాలెం, జూన్ 16, మేజర్‌న్యూస్:** సూపర్ సిక్స్ హామీలు అమలుచేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది – కె.కె రాజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై వైఎస్సార్‌సీపీ రూపొందించిన పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం అక్కయ్యపాలెం,షాదిఖాన కల్యాణ మండపంలో విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ... 2014లో రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఎన్నికల్లో పరిపాలనలో అనుభవం ఉందని చంద్రబాబు నాయుడుకి ప్రజలు అవకాశం కల్పిస్తే ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించి పరిపాలించడంలో విఫలం చెందితే నాడు ప్రతిపక్ష నేతగా శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు తెలుగుదేశం ప్రభుత్వంను ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయమని అనేక పోరాటాలు చేసిన నాటి ప్రభుత్వం స్పందించకపోవడంతో ప్రజలకు ధైర్యాన్ని నింపాలని వారికి భరోసాగా ఉండాలని రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 3648 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి పాదయాత్రలో ప్రజలు దగ్గర నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని అధ్యాయనం చేసి ఆసమస్యలను పరిష్కారించడానికి ఎలాంటి పదకాలు తీసుకువస్తే రాష్ట్రంలో పేదరికం నిర్మూలించగలుగుతాము అని నవరత్నాలు పథకాలు రూపొందించారని..అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన మాటమీద నిలబడి చెప్పినదానికంటే మిన్నగా చెప్పిన సమయం కన్నా ముందుగా ప్రతి సంక్షేమ పథకం కూడా అమలు చేసారని అన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన,బిజెపి, పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలందరినీ నమ్మించి,మోసగించి, అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రానికి కష్టాలను తెచ్చే విధంగా ప్రతి అంశంలో వివక్ష చూపిస్తూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నించే ప్రతి గొంతుకును నొక్కే ప్రయత్నం చేస్తూ తప్పుడు కేసులతో అరాచకాలతో ఈరోజు రాష్ట్రంలో శాంతిభద్రతలకు వికటం కలిగిస్తూ ఈ రాష్ట్రాన్ని పరిపాలించడంలో కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం విఫలం చెందిందని మండిపడ్డారు..



2019 నుండి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిస్తే.. చంద్రబాబు నాయుడు ఇప్పటికీ కూడా కళ్ళబొల్లు కబుర్లు చెబుతూ పరిపాలన చేయడం లో విఫలం చెంది నిస్సిగ్గుగా సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా అమలు అయిపోయాయని వారికున్న ప్రచార మాధ్యమాలు ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు..

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు,కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి,వావిలపల్లి ప్రసాద్,బర్కత్ అలీ,కె.వి.యన్ శశికళ,సేనాపతి అప్పారావు,సీనియర్ నాయకులు రొంగలి జగన్నాథం,పెడాడ రమణికుమారి,రవి రాజు,కిరణ్ రాజు,బొగ్గ శ్రీను,మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు,పామోటి బాబ్జి,ముమ్వల పోలారావు,దల్లి రామకృష్ణరెడ్డి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,దుప్పలపూడి శ్రీనివాసరావు,కె.వి బాబా,నీలి రవి,పి.సునీత,జిల్లా అధికార ప్రతినిధి మల్లీశ్వరి,జిల్లా కమిటీ నాయకులు,మాజీ డైరెక్టర్లు,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం



**బొబ్బిలి, జూన్ 16: మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ యోగా చేయడం ద్వారా మానసిక ఉల్లాసం, ఆనందం కలుగుతుందని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ మేరకు సోమ వారం మండల పరిషత్ సమావేశం హాలులో యో గాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు యోగాంధ్ర కార్యక్రమ ములు లో భాగంగా అన్ని వర్గాల ఉద్యోగులు, స్టూడెంట్స్ చేత యోగ కార్యక్రమం చేయడము అయినది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, అంగన్వాడీ సిబ్బంది,ఆయుష్ ,హోమియో డాక్టర్లు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్,పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అంగనవాడీ వర్కర్లకు వర్తింప చేయాలి



**చీపురుపల్లి జూన్ 16 మేజర్ న్యూస్:** చాలి చాలని జీతాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ తమ పిల్లల్ని చదివించుకుంటున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను తమకు వర్తింప చెయ్యాలని అంగన్వాడీ వర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కర్లు, హెల్పర్ల యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రెవిన్యూ అధికారులకు అందజేశారు. అంగన్వాడి వర్కర్లుగా రూ.11,500 జీతం తీసుకుంటున్న తమకు తల్లికి వందనం పథకం వర్తించకపోవడం విచారకరమన్నారు. అరకొర జీతాలతో బతుకుతున్న తమకు ప్రభుత్వం గుర్తించి తమ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అందజేయాలని ఈ సందర్భంగా వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో

## పాల్గొన్న ప్రగడ, పప్పుల



**అచ్చుతాపురం, జూన్ 16, మేజర్‌న్యూస్:** ఈనెల 21వ తేదీన జరగబోయే యోగేంద్ర కార్యక్రమాన్ని పరిశీలించినందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎలమంచి నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రహదారుల డెవలప్మెంట్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం మండల టిడిపి అధ్యక్షులు పి. తులసి రామ్, కర్రీ సాయికృష్ణ, ప్రగడ రాజు, పతివాడ చిన్నం నాయుడు, రాజన విజయ , దేశం శెట్టి కాసుబాబు,కాంద్రేగుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎం డి యు ద్వారా బియ్యం పంపిణీ చేయాలి



(కూటమి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనులు)

**అరకులోయ, జూన్ 16, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రాంతంలో ఎండియు వాహనాల ద్వారా బియ్యం పంపిణీ చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ డిమాండ్ చేశారు.ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండలములోని చినలబుడు, బొండం,బస్కీ,గన్నెల,మాదల పంచాయతీలకు చెందిన దొర వలస,జయంతి వలస,సీడి వలస,కంజరితోట,దాబుగుడ తదితర గ్రామాల గిరిజనులు కూటమి ప్రభుత్వ తీరుపై మూకుమ్మడిగా సోమవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో అమలు చేసిన విధంగానే ఎండియు వాహనాల ద్వారానే బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు.ఎం డి యు వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ అందించే విధానాన్ని రద్దు చేసి డి ఆర్ డిపోల వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తుండడం పట్ల కష్టాలు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ విధానాన్ని తొలగించి కూటమి ప్రభుత్వం సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల ఆమడ దూరంలో ఉన్న డి ఆర్ డిపోలకు గిరిజనులు మైళ్ళ కొలది కాలినడకన వెళ్లి నిత్యవసర సరుకులు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన వాపోయారు.కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రేషన్ కార్డుదారులందరూ నానా అవస్థలు పడుతున్నారని, నిత్యవసర సరుకులు డిపోల నుంచి తెచ్చుకోవాలంటే కష్టాలతో కూడుకున్న పనంటూ ఆయన పేర్కొన్నారు.గిరిజనుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచన చేయాలని పొద్దు.బాలదేవ్ విజ్ఞప్తి చేశారు.అనంతరం గిరిజన రేషన్ కార్డుదారులు ఊరేగింపుగా వెళ్లి స్థానిక డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు బుజ్జిబాబు,సుబ్బారావు, పరశు రాం,రమేష్,బుజ్జిబాబు, అప్పలస్వామి, దాసిరి మల్లన్న,కన్నయ్య,బలరాం, రాజు,సింహాద్రి,సోమన్న, ప్రమీల,లక్ష్మి,అప్పలమ్మ, రాధ,తులవతి తదితరులు పాల్గొన్నారు.

## జన్ మన్ కార్యక్రమం రైతులకు వరం



**చింతపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** జన్ మన్ కార్యక్రమం ద్వారా గిరి రైతులకు 90 శాతం రాయితీపై వరి విత్తనాలను పంపిణీ చేయడం హర్షనీయమని చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. స్థానిక పంచాయితీ పరిధిలోని చిన్నగెడ్డ గ్రామంలోపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్ మన్ కార్యక్రమా నికి స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ, గిరి రైతులకు 90% రాయితీపై విత్తనాలను సరఫరా చేయడం సంతోషకర మన్నారు. ప్రత్యేకంగా వెనుకబడిన పి.వి.టి.జి ప్రజలకు నూతన ఆధార్ కార్డు, రేషన్ కార్డు లతోపాటు గిరి గ్రామాలలో సిమెంటు రహదారులు, మురుగు కాలువల ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షనీయమన్నారు. ఇటువంటి సదవకాశాలను గిరి గ్రామాలలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ 90% రాయితీ విత్తనాల కోసం గిరి రైతులు వెంటనే ఆన్లైన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సచివాలయం ఒకటి లో 90 శాతం రాయితీతో వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పీసా కమిటీ వైస్ ప్రెసిడెంట్ రమణ, జనసేన నాయకు డు కృష్ణమూర్తి, ఆయా సచివాల యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే మోసం పుస్తకావిష్కరణ



**అరకులోయ, జూన్ 16, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో జగన్ అంటే నమ్మకం,చంద్రబాబు అంటే మోసం పేరుతో ముద్రించిన పుస్తకాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం సోమవారం ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన అనంతగిరి,అరకులోయ, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు,ముంచంగిపుట్టు మండలాల్లోని నాయకులు, కార్యకర్తలు సమావేశమై కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలను ఎండగట్టారు.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అక్రమాలు,అన్యాయాలు, మోసాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత వైసీపీ శ్రేణులకుందని ఆయన చెప్పారు. సంవత్సరం పొడవున ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. అనంతరం మండలంలోని చినలబుడు పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ నిర్వహించిన జన్ జాతీయ గౌరవ్ వర్ష్ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని పార్టీ నాయకులు,కార్యకర్తలకు సూచించారు.

## కంటి వైద్య శిబిరంనకు విశేష స్పందన



**చింతపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ అనూష అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించి నట్లు ఆమె తెలిపారు. మండల కేంద్రమైన చింతపల్లి ఏరియా ఆసుపత్రి లో నిర్వహించిన ఈ కంటి వైద్య శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ఈ మేరకు లోతుగెడ్డ, లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని కంటికి సంబంధించిన 26 మందికి శస్త్ర చికిత్సలు అవసరమై ఉందని, ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఎన్ఆర్ఐ ఆసుపత్రికి కంటి రోగులను తరలించి నట్లుఆమె .తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారి రమణబాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## రైతులు విధిగా ఈ కే వై సీ చేయించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు



**చింతపల్లి, జూన్ 16, మేజర్‌న్యూస్:** గిరిజన రైతులు ఈ నెల 18వ తేదీలోగా ఈ కే వై సీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రావు అన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి కే రైతుల జాబితాను రైతు సేవ కేంద్రంలోని నోటీసు బోర్డులో పొందుపరచడం జరిగింద న్నారు. రైతులు, వివరాలు చెక్ చూసుకొని ఈ కే వై. సీ చేయించుకోవాలని సూచించా రు. ఈ కే వై సీ చేసుకున్న జిరాయితీ భూములు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు పొందిన రైతులకు మాత్రమే లబ్ది చేకూరుతుందన్నారు. ఈ మేరకు ఈ నెల 18వ తేదీలోగా రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఈ కే వై సీ చేయించు కోవాలని రైతులకు ఆయన సూచించారు.

## గిరిజనులతో అరకులోయ కళకళ



**అరకులోయ, జూన్ 16, మేజర్‌న్యూస్:** అరకులోయ పట్టణం గిరిజనులతో సోమవారం కళకళలాడింది.పర్యాటకులు లేక వెలవెలబోయిన అరకు లోయలో మునుపెన్నడూ లేని విధంగా ఆదివాసులు సందడి చేశారు.సందర్శకుల తాకిడి తగ్గ ముఖం పట్టడంతో బోసిపోయిన అరకులోయలో గిరిజనుల రాకపోకలతో రద్దీ వాతావరణం ఏర్పడింది. గ్రామాల నుంచి ఇక్కడికి వందలాదిమంది గిరిజనులు భార్యాబిడ్డలు,బంధువులతో తరలి రావడం వల్ల అరకు లోయ ఒక్కసారిగా వారపు సంతను తలపించింది. కూటమి ప్రభుత్వం విద్యనభ్యసిస్తున్న బాలబాలికల తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం పేరుతో నగదు జమ చేయడంతో ఆ నగదును డ్రా చేసేందుకు గ్రామాల నుంచి తల్లులు ఇక్కడికి తరలివచ్చారు.వీరంతా స్థానిక బ్యాంకుల్లో బారులు తీరారు. అదేవిధంగా వేసవి సెలవుల అనంతరం ఆశ్రమ పాఠశాలలకు తమ పిల్లలను చేర వేసేందుకు స్వగ్రామాల నుంచి తల్లిదండ్రులు అరకులోయ మండల కేంద్రానికి చేరుకున్నారు.మరి కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలల్లో కొత్తగా జాయినింగ్ చేసేందుకు గ్రామాలను వీడి ఇక్కడికి వచ్చారు.వివిధ రకాల పనుల కోసం సొంత ఊర్లను వదిలి అరకులోయకు తరలి రావడంతో గిరిజన గ్రామాలు బోసిపోగా,అరకులోయ పట్టణం మాత్రం గిరిజనులతో కళకళలాడుతూ కనిపించింది. వారపు సంతను తలపించిన అరకులోయలో గిరిజనుల రాకతో వ్యాపార లావాదేవీలు సైతం సంతృప్తికరంగా జరిగినట్లు వర్తకులు చెబుతున్నారు.వాతావరణం కూడా సహకరించడంతో గిరిజనులు ఉత్సాహంగా తమ పనులను ముగించుకొని స్వగ్రామాలకు తరలి వెళ్లారు.

## ప్రతి తల్లికి తల్లికి వందనం వర్తింప చేయాలి



**అరకులోయ, జూన్ 16, మేజర్‌న్యూస్:** విద్యాభ్యాసం పేరిట పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించిన ప్రతి తల్లికి తల్లికి వందనం పథకంను వర్తింపచేయాలని ఆదివాసీ గిరిజన సంఘం మండలశాఖ అధ్యక్షుడు,సుంకరమెట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ జి. చినబాబు డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకానికి నోచుకోని తల్లులతో కలిసి ఆయన సోమవారం నిరసన వ్యక్తం చేశారు.అనర్హుల జాబితాలో పేర్లు ఉన్న తల్లులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకుడు, సర్పంచ్ జి. చినబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో పెట్టిన నిబంధనలను గిరిజన ప్రాంతంలో మినహాయింపు ఇవ్వాలన్నారు.ఈ నిబంధనల వలన అనేకమంది తల్లులు తల్లికి వందనం పథకానికి నోచుకోక తమ పిల్లలను చదివించుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన చెప్పారు.ఈ మేరకు కూటమి ప్రభుత్వం నిబంధనలు సడలించడంలో పునరాలోచించాలని చినబాబు విజ్ఞప్తి చేశారు.